


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 55 | కర్నూలు | గురువారం ఏప్రిల్ 02 2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi



# నా జీవితంలో జగన్‌లాంటి మనిషిని చూడలే

**మూడు రాజధానుల పేరుతో రాష్ట్రం విధ్వంసం**
**అమరావతి ఇక ప్రజారాజధాని..ఇంచుకూడా కదలించలేరు**
**వింజమూరు పర్యటనలో సిఎం చంద్రబాబు**




నెల్లూరు,ఏప్రిల్1(శ్రీచక్ర) నా జీవితంలో వైసీపీ లాంటి పార్టీని, జగన్ లాంటి వ్యక్తిని చూడలేదు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని విధ్వంసం చేసి ఆనందించారని మండిపడ్డారు. అమరావతి తీర్మానం రోజున వైసీపీ సభ్యులు అసెంబ్లీకి రాలేదన్నారు. అమరావతి ఏకైక ప్రజా రాజధాని అని... ఇక ఇంచు కూడా ఎవ్వరూ కదిలించలేరని స్పష్టం చేశారు. సిఎం వింజమూరులో సిఎం పర్యటించారు. వింజమూరులో నిర్వహించిన 'పేదల సేవలో' కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'అమరావతికి చట్టబద్ధత తీర్మానంపై లోక్‌సభలో చర్చ జరుగుతోందని... ఆమోదం పొంది గురువారంరాజ్యసభకు వెళుతుందని సీఎం తెలిపారు. ఒకటో తేదీ వస్తే పేదలే గుర్తొస్తారని.. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఫించన్లు పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. 63 లక్షల మందికి ఫించన్లు ఇస్తున్నామన్నారు. ఫించన్లను మొక్కుబడిగా ఇవ్వడం లేదని... గౌరవంగా ఇంటి వద్దే ఇచ్చే కార్యక్రమం చేపట్టామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఫించన్లు, తల్లికి వందనం ఇచ్చామని తెలిపారు. స్త్రీశక్తి సూపర్ సక్సెస్ అయిందని.. ఆడబిడ్డలు దర్జాగా ఎక్కడికి వెళ్లాలంటే అక్కడికి వెళుతున్నారని తెలిపారు. 'మా ఆడబిడ్డల కోసం దీపం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. ఇప్పుడు మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. పీఎంజీ కనెక్షన్ తీసుకున్నా.. ఏడాదికి రూ.2,465లు సబ్సిడీ ఇస్తాం' అని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఏడాదిలో వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసి ఉదయగిరికి కూడా నీరిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'నాపై కోపంతో పోలవరం ప్రాజెక్ట్‌ను గోదావరిలో కలిపేశారు. గోదావరి పుష్కరాల లోపు పోలవరం పూర్తి చేస్తాం. శ్రీశైలం, పోలవరంతో ఉదయగిరి ప్రాంతానికి నీటి కొరత ఉండదు' అని అన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెరగడం లేదని.. అందుకే ఖ4 ప్రవేశపెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.




ఉదయగిరి నియోజకవర్గంపేదల సేవ ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీకి వింజమూరుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుప్రజలు ఒక అడుగు ముందుకు వేస్తే.. ప్రభుత్వం తరపున నేను వంద అడుగులు ముందుకు వేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. బుధవారం నెల్లురు జిల్లాలో ఉదయగిరి నియోజకవర్గం , వింజమూరులో పేదల సేవలో కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూసోమశిల కాలువ నీటిని రూ.34 కోట్లతో అక్టోబరు నెల నాటికి వింజమూరు పాతచెరువుకు తరలించేలా ఆదేశాలిస్తున్నానని తెలిపారు2019-24 మధ్య అరాచక పాలన కొనసాగింది.. రాష్ట్రమంతా విధ్వంసం పాలైందన్నారు.ప్రజలంతా మార్పు కోరుకున్నారు.. అదే సుపరిపాలనకు నాంది పలికింది

# అమరావతి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**సభలో బిల్లు ప్రవేశ పెట్టిన నిత్యానంద రాయ్**
**చర్చలో పాల్గొన్న 11 పార్టీల ఎంపిలు**
**ఏకగ్రీవంగా ఆమోదించిన సభ**
**వైకాపా సభ్యుల వాకౌట్**



న్యూఢిల్లీ,ఏప్రిల్1 (శ్రీచక్ర) ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఏపీ పునర్విభజన చట్ట సవరణ పేరుతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. అనంతరం సుమారు రెండు గంటలపాటు దీనిపై చర్చ జరిగింది. తెదేపా, భాజపా, జనసేన, కాంగ్రెస్, వైకాపా, సమాజ్‌వాదీ సహా పలు పార్టీల ఎంపీలు చర్చలో పాల్గొన్నారు. అనంతరం బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ స్థానంలో ఉన్న తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రకటించారు. ఈ బిల్లు గురువారం రాజ్యసభ ముందుకు రానుంది. లోక్‌సభలో ఆమోదం పొందిన అనంతరం ఈ బిల్లు రాజ్యసభకు వచ్చినట్లు సెక్రటరీ జనరల్ ప్రకటించారు. గురువారం కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ దీన్ని రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మొదలు దాదాపు గంటసేపు బిల్లుపై చర్చ జరిగే అవకాశం ఉ ంది. అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలపడంతో ఈ బిల్లుకు ఆమోదం లభించింది. వైసీపీ మినహా మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. అమరావతి బిల్లుపై చర్చలో 11 పార్టీలకు చెందిన 18 మంది ఎంపీలు పాల్గొన్నారు. చర్చ తర్వాత అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ ప్రకటించారు. అమరావతి రైతుల త్యాగం అపారమైందని పలువురు ఎంపిలు అన్నారు. లోక్‌సభలో ఎంపీ మాట్లాడుతూ.. రైతుల త్యాగం ప్రపంచ చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. రైతు భూమి కేవలం ఆస్తి కాదని, అది వారి జీవితంతో సమానమన్నారు. తండ్రికి బిడ్డతో ఉండే అనుబంధం ఎలా ఉంటుందో రైతుకు భూమితో బంధం ఉంటుందని వివరించారు. నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం రైతులు తమ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కన పెట్టి సుమారు 33 వేల ఎకరాల భూమిని రాజధాని నిర్మాణానికి స్వచ్ఛందంగా ఇచ్చారన్నారు. ఈ త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది తెలిపారు. వైసీపీ నేతలు అమరావతిని తక్కువ చేసి మాట్లాడారని మండిపడ్డారు. అమరావతి అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరుగుతున్న సమయంలో వైసీపీ సభ్యులు వాక్‌అవుట్ చేయడం దురదృష్టకరమన్నారు. ఇది రాష్ట్ర ప్రజల భావోద్వేగాలను అవమానించినట్లే పలువురు ఎంపిలు తెలిపారు.

# అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక

**రాజధానిపై ఉన్న సందిగ్ధతకు ఇక తెరపడినట్లే**
**ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు హర్షం**

అమరావతి,ఏప్రిల్1(శ్రీచక్ర) : లోక్‌సభలో అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. అమరావతి భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధతకు తెరపడిందన్నారు. లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రులకు దక్కిన గౌరవంగా పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఒక కీలక మైలురాయని సోషల్ మీడియా ఎక్స్‌లో సీఎం పోస్ట్ చేశారు. ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అని సీఎం అన్నారు. ఈరోజు లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. గత పాలనలో ఎదురైన చీకట్లు తొలగిపోయి, అమరావతి భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడిందని సీఎం పేర్కొన్నారు. రైతుల త్యాగానికి,



ప్రజల ఆకాంక్షలకు దక్కిన గౌరవం ఇదన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఓ కీలక మైలురాయన్నారు. అమరావతి ఇక అజేయం.. అజరామరం అని అన్నారు సీఎం. రాజధానిని విశ్వనగరంగా తీర్చిదిద్ది ప్రపంచ పటంలో నిలుపుతామని స్పష్టం చేశారు. సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి, హోం మంత్రి అమిత్ షాకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. లోక్‌సభలో బిల్లుకు మద్దతు పలికిన అన్ని పార్టీలకు ఆంధప్రదేశ్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

# ఐదుకోట్ల ఆంధ్రులు గర్వించే రోజు

**అమరావతికి లోక్‌సభ ఆమోదంపై లోకేశ్ ట్వీట్**

అమరావతి,ఏప్రిల్1(శ్రీచక్ర) : రాజధాని అమరావతి ప్రాంతంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. అమరావతే ఆంధ్రప్రదేశ్ రాజధాని అంటూ లోక్ సభ ఆమోదం తెలపడంతో సందడి మొదలైంది. వైసీపీ మినహా సభలోని అన్ని పార్టీలు రాజధానిగా అమరావతికే ఓటేశాయి. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఐదు కోట్ల ఆంధ్రులు గర్వించే చరిత్రాత్మక రోజు ఇదంటూ సంతోషం వ్యక్తం చేశారు. 'నా రాష్ట్రం ఆంధప్రదేశ్- నా రాజధాని అమరావతి అని ఐదు కోట్ల ఆంధ్రులు గర్వంగా నినదించే చరిత్రాత్మకమైన రోజుకు దేశ పార్లమెంట్ వేదిక కావడం చాలా సంతోషంగా ఉంది. ఒకే రాష్ట్రం- ఒకే రాజధాని నినాదంతో అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ ఆంధప్రదేశ్ అసెంబ్లీ చేసిన ఏకగ్రీవ తీర్మానానికి చట్టబద్ధత కల్పించే అమరావతి బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి, ఆమోదించడం కోట్లాది ప్రజలు గర్వించదగ్గ సందర్భం. అమరావతి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలిచిన పార్టీలకు కృతజ్ఞతలు. ఇది ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష. అమరావతి విజయం.. ఆంధప్రదేశ్ ప్రజల విజయం. ఇది రైతుల త్యాగాలకు దక్కిన దైవ ఆశీస్సులు. శాంతియుత పోరాటానికి దక్కిన ఫలితం. కోట్లాది ప్రజల కోరికను గౌరవించిన కేంద్రం ఆంధ్రుల ఆత్మగౌరవ రాజధానిగా చరిత్ర-సంస్కృతికి ఆలవాలమైన అమరావతిని నిలిపింది. జై ఆంధప్రదేశ్.. జయహో అమరావతి..' అంటూ మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు. ఏపీ రాజధాని అమరావతికి లోక్ సభ ఆమోదం తెలపడంతో ఢిల్లీకి మంత్రి లోకేశ్ వెళ్లనున్నారు. ఇవాళ రాత్రికి ఆయన దేశ రాజధానికి బయలుదేరనున్నారు. బిల్లుకు సహకరించిన ఎంపీలు, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలపనున్నారు. గురువారం నాడు రాజ్యసభలో బిల్లుపై చర్చ సమయంలో ఢిల్లీలోనే ఉండనున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ పర్యటనకు ప్రాధాన్యం సంతరించుకుంది.

# చేనేత రంగానికి ఊతమిచ్చే దిశగా ప్రభుత్వం నిర్ణయం

**ఉచిత విద్యుత్‌తో తీరనున్న కష్టాలు**
**ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ పోస్ట్**



అమరావతి,ఏప్రిల్1 (శ్రీచక్ర) :ఆంధ్రప్రదేశ్‌లో చేనేత రంగానికి ఊతమిచ్చే దిశగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం ద్వారా చిన్న చేనేత కుటుంబాలకు ఉపశమనం కలిగించడమే లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇవాళ్టి నుంచి అమలులోకి వచ్చిన ఉచిత విద్యుత్ పథకం చేనేత రంగానికి బలాన్నిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పథకం కింద ప్రతి మగ్గానికి నెలకు 200 యూనిట్లు, మర మగ్గానికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 93 వేల చేనేత మగ్గాలు, 11,488 పవర్ లూమ్ యూనిట్లు ఈ పథకం ద్వారా లబ్ది పొందనున్నట్లు వెల్లడించారు. ఉత్పత్తి వ్యయం తగ్గి, చేనేత కుటుంబాలకు ఆర్థికంగా కొంత ఊరట కలగనుందని నిపుణులు చెబుతున్నారు. పవన్ కళ్యాణ్ తన సందేశంలో గతాన్ని కూడా గుర్తు చేసుకున్నారు. 2017లో నేతన్నలు తమ సమస్యలు వివరించినప్పుడు తనకు తీవ్రంగా బాధ కలిగిందని తెలిపారు. అప్పటినుంచే చేనేత రంగానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నానని, చేనేత బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించానని చెప్పారు. వారంలో ఒక రోజు చేనేత వస్త్రాలు ధరించాలని ఇచ్చిన పిలుపు యువతలో మంచి స్పందన తెచ్చిందని పేర్కొన్నారు. అలాగే నివార్ తుపాను సమయంలో వెంకటగిరి ప్రాంతంలో చేనేత మగ్గాలకు జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా చూసి బాధపడ్డానని, అప్పుడు ఇచ్చిన భరోసాను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గత 21 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతోందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

# చేనేతరంగానికి ఉచిత విద్యుత్

**ఇంటింటా కరపత్రాలు పంచిన మంత్రి అనిత**

అనకాపల్లి,ఏప్రిల్1 (శ్రీచక్ర) :పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి అనిత పర్యటించారు. ఈరోజు (బు ధవారం) ఉదయం నక్కపల్లి చేరుక ున్న మంత్రికి మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం నక్కపల్లిలో ఇంటింటికి వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. నేతన్న జీవితాల్లో సరికొత్త వెలుగులంటూ కరపత్రాలు పంచుతూ ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. చేనేత మగ్గాలకు 200 యూనిట్లు కరెంట్ ఉచితంగా అందిస్తున్నామంటూ చేనేత కార్మికులకు తెలియజేశారు. నక్కపల్లిలో చేనేత కార్మికులతో మాట్లాడిన హోంమంత్రి.. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చేనేత



కార్మికురాలితో కలిసి హోంమంత్రి అనిత మగ్గం నేశారు. ఆ కార్మికురాలి వద్ద చీరను కొనుగోలు చేశారు. కరెంట్ బిల్లు భారాన్ని తగ్గించి చేనేత కార్మికులకు మెరుగైన ఆదాయం కల్పించడమే తమ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం బోదుగలం సమీపంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో హోం మంత్రి అనిత పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని మంత్రి అనిత పేర్కొన్నారు.

## ఘనంగా పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థుల జన్మదిన వేడుకలు





మంత్రాలయం, ఏప్రిల్ 1,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థుల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు 55వ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా బుధవారం శ్రీ మఠం యాగ శాలలో హోమాలు నిర్వహించారు. శ్రీ గురుసార్వ భౌమ విద్యాపీఠం విద్యార్థులు పీఠాధిపతులకు తైల అభ్యంగనం అలాగే ఆరతి నిర్వహించారు. అనంతరం శ్రీ మఠం అధికారులు, సిబ్బంది గురువందనం సమర్పించి విశేష పుష్పాలతో అభిషేకం చేశారు. అంతకు ముందు పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థుల పూర్వాస్రమ తల్లి హారతి ఇచ్చారు. పుట్టినరోజుసందర్భంగాశ్రీమఠంఆధ్వర్యంలో నిర్వహించబడు తున్న సుజయీంద్ర ఆరోగ్యశాలలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పీఠాధిపతులు ప్రారంభించారు. భక్తులకు పలు సందేశాన్ని అందించినఅనంతరంఆయనమొక్కలనుపంపిణీచేశారు. ఈ కార్యక్రమం లో మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు, సహాయ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, వివిధ శాఖల మఠం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ల మెరుగుదలపై దృష్టిసిఈఓ వంశీధర్, కమిషనర్ పి.విశ్వనాథ్ అన్న క్యాంటీన్ల స్థాయి సలహా కమిటీ సమావేశం





కర్నూలు, ఏప్రిల్ 01 (శ్రీచక్ర): అన్న క్యాంటీన్లను మరింత మెరుగుపరిచి పేదలకు నాణ్యమైన ఆహారం అందించడంపై దృష్టి సారించాలని అన్న క్యాంటీన్ల చారిటబుల్ ట్రస్ట్ సిఈఓ పోతుల వంశీధర్ సూచించారు. స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో అన్న క్యాంటీన్ల స్థాయి సలహా మండలి సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లాలోని మున్సిపాలిటీల కమిషనర్లతో పాటు నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు. కమిటీల ఏర్పాటు, అన్న క్యాంటీన్ల విస్తరణ, సేవల మెరుగుదలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదలకు మూడు పూటల భోజనం అందించే అన్న క్యాంటీన్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని పేర్కొన్నారు. ప్రభుత్వం ఒక్కో వ్యక్తికి మూడు పూటలకు రూ.75 వరకు ఖర్చు చేస్తూ, కేవలం రూ.15కే ఆహారం అందించడం గొప్ప కార్యక్రమమని తెలిపారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ రుచికరంగా వంటలు చేయడంతో పాటు పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలన్నారు. సమావేశంలో సలహా మండలి సభ్యులు పలు సూచనలు చేసి, సేవల మెరుగుదలకు సహకరించాలని అభిప్రాయపడ్డారు

## రికార్డు అసిస్టెంట్, ఫ్రెంట్ ఆఫీస్ కో ఆర్డినేటర్ కోర్ట్ ఉద్యోగ పరీక్షలు రద్దు

కర్నూలు లీగల్, ఏప్రిల్ 1 (శ్రీ చక్ర ): రికార్డ్ అసిస్టెంట్ -1 మరియు ఫ్రంట్ ఆఫీస్ కో - ఆర్డినేటర్ -1 పోస్టులకు ఈ ఏడాది ఫిబ్రవరి 18న నిర్వహించిన రాత పరీక్షలను హైకోర్టు ఆదేశాల మేరకు రద్దు చేస్తున్నట్లు కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు జి. కబర్ది ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో మళ్ళీ వ్రాత పరీక్షలు తేదీని ప్రకటిస్తామని న్యాయమూర్తి తెలిపారు. ఎవరైతే అభ్యర్థులు ఈ పరీక్షలకు పరీక్ష ఫీజు చెల్లించిన వారు తిరిగి పరీక్ష ఫీజు కట్టాల్సిన అవసరం లేదని తెలిపారు. పూర్తి వివరాలు త్వరలో జిల్లా కోర్టు వెబ్సైట్ లో పొందుపరుస్తామని తెలిపారు.



# లబ్ధిదారుల ముంగిటకే ఎన్టీఆర్ భరోసా

**జిల్లాలో ఏప్రిల్ మాసంలో 2,35,692 మందికి రూ.104.18 కోట్ల రూపాయల పెన్షన్లు పంపిణీ:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

కర్నూలు, ఏప్రిల్ 01 (శ్రీచక్ర): లబ్ధిదారుల ముంగిటకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందచేస్తూ, ఏప్రిల్ మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 35 వేల 692 మంది లబ్ధిదారులకు రూ.104.18 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా గోనెగండ్ల మండలంలోని కైరవాడి గ్రామంలో అయ్యమ్మ కు వృద్ధాప్య పెన్షన్, నాగలక్ష్మి, రంగమ్మ లకు వితంతువు పెన్షన్, బోయ చిన్న సోమన్న, శ్రీ నిత్య, రహేలమ్మ లకు వైకల్య పెన్షన్ లను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులకు పెన్షన్ లను పంపిణీ చేస్తూ వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులతో, వికలాంగులతో కలెక్టర్ ఆత్మీయంగా మాట్లాడుతూ ఇంట్లో వారు ఎలా చూసుకుంటున్నారు, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి






తెలుసుకున్నారు. అదే విధంగా పెన్షన్ ప్రతి నెల సరైన సమయానికి అందిస్తున్నారా, అని కలెక్టర్ ఆరా తీశారు. నాగలక్ష్మి కి వితంతువు పెన్షన్ అందచేస్తున్న సమయంలో కేవలం వ్యవసాయం మాత్రమే చేయడం కాకుండా పాడి పశువులను కూడా పెంచుకోవాలని కలెక్టర్ నాగలక్ష్మి కి సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి రమణారెడ్డి, గోనెగండ్ల తహసిల్దార్ రాజేశ్వరి, ఎంపిడిఓ మణి మంజరి, తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో ఆహారంలో నాణ్యత లేకపోతే కఠిన చర్యలు తప్పవు

**పట్టుదలతో కష్టపడి చదవండి**

**బాల్య వివాహాలు వద్దు:స్థిరత్వం సాధించిన తర్వాతే వివాహాలు చేసుకోవాలి:జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**

కర్నూలు, ఏప్రిల్ 01 (శ్రీచక్ర): వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత లేకపోతే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం గోనెగండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల వెనుకబడిన సంక్షేమ శాఖ వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో స్టోర్ రూమ్ లో కూరగాయలు, ఆహారపదార్థాలను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థినులతో ముచ్చటించి, విద్యా బోధన, భోజనం,బాల్య వివాహాలు తదితర అంశాలపై మాట్లాడారు. విద్యార్థి దశ అనేది జీవితానికి పునాది వంటిదని, ఈ దశలోనే ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన దిశగా కృషి చేస్తే భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు. మొదటగా స్టోర్ రూమ్ను పరిశీలించిన కలెక్టర్, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. ఎండిపోయిన పచ్చిమిర్చి కనిపించడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఆహార పదార్థాల నాణ్యతలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సంబంధిత అధికారులను ఆదేశించారు. వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భోజనం, విద్య,వసతి తదితర అంశాలపై ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ చేస్తోందని, అధికారులు ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. మెనూ ప్రకారం భోజనం అందుతోందా, ఆహారం నాణ్యత ఎలా ఉంది, సరిపడా ఇస్తున్నారా అని ఆరా తీశారు. వారానికి ఎన్ని గుడ్లు అందిస్తున్నారు , చిక్కీలు వంటి పోషకాహారం అందుతున్నాయా అనే విషయాలను అడిగి కూడా తెలుసుకున్నారు. త్రాగునీటి వసతి, టాయిలెట్ల పరిశుభ్రత, వసతి గృహంలో ఇతర సౌకర్యాలపై విద్యార్థులను ప్రశ్నించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.. అలాగే బాల్యవివాహాలపై అవగాహన కల్పిస్తూ, ఎక్కడైనా అలాంటివి గమనించినట్లయితే వెంటనే ఉపాధ్యాయులు లేదా వార్డెన్ కు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. బాల్య వివాహాలు వద్దని, జీవితంలో స్థిరత్వం సాధించిన తర్వాతే వివాహం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని పరిష్కరించుకోవాలని, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి చదువుపై పూర్తి దృష్టి పెట్టాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడి చదవడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని కలెక్టర్ ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రాధిక, బిసి వెల్ఫేర్ అధికారి ప్రసూన, ఎంపీడీవో మణి మంజరి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా అభివృద్ధికి పరిశ్రమలే ముఖ్యం

**ఎం ఎస్ ఎం ఈ పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించాలి**

**తలసరి ఆదాయం పెంపు లక్ష్యంగా పని చేయాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

కర్నూలు, ఏప్రిల్ 01 (శ్రీచక్ర): జిల్లా అభివృద్ధికి పరిశ్రమలే పునాది అని, తలసరి ఆదాయం పెంచేందుకు పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాలనిజిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ మిని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం క్రింద రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పరిశ్రమల ప్రోత్సాహకాన్ని వినియోగించుకొని మహిళలు, ఎస్సీ, ఎస్టీలు పరిశ్రమలు స్థాపించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తలసరి ఆదాయాన్ని పెంచడం అత్యంత ముఖ్యమని, ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి.యం విశ్వకర్మ పథకంలో పురోగతి సాధించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. కర్నూలు జిల్లా నీటి వనరులు తక్కువగా ఉండటం, అక్షరాస్యత శాతం కూడా తక్కువగా ఉండటం వంటి సమస్యలను అధిగమించేందుకు ప్రతి శాఖ తమ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. జిల్లా పరిస్థితులను మెరుగుపరచడానికి అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి మొత్తం 35 ఎంఓయూలు కుదిరాయని, అందులో 11 యూనిట్లు గ్రౌండింగ్ పూర్తిచేసి నిర్మాణ దశలో ఉన్నాయని, 15 యూనిట్ల పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని తెలిపారు. పరిశ్రమలకు ఇచ్చిన ప్రోత్సాహంజిల్లా లో పరిశ్రమల ప్రోత్సాహం (ఇన్సెంటివ్) కింద 12 సంస్థలకు ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ క్రింద 4 సంస్థలకు రూ 49,91,306 లు , పవర్ కాస్ట్ రియంబర్స్మెంట్ కింద 8 సంస్థలకు





రూ 18, 96,830 లు మొత్తం 12 సంస్థలకు 68,88,136 రూపాయల ప్రోత్సాహం (ఇన్సెంటివ్) ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఆంధ్రప్రదేశ్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ( ఏపీ సిడిపి) క్రింద ఎం ఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం ఆంధ్రప్రదేశ్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఏపీ సిడిపి క్రింద ఎం ఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటుకు జనరల్ కేటగిరి వారికి కోటి రూపాయలు నుండి 5 కోట్ల రూపాయలు విలువగల ప్రాజెక్టులకు 80 శాతం మరియు 5 కోట్ల నుండి 10 కోట్ల విలువ గల ప్రాజెక్టు లకు 70 శాతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తుందన్నారు. మిగిలిన పెట్టుబడి 20 శాతం మరియు 30 శాతం అసోసియేషన్ లు భరించుకోవాలన్నారు. స్పెషల్ కేటగిరీ క్రింద మహిళలు 50 శాతానికి పైగా ఉంటే మరియు ఎస్సీ, ఎస్టీకి చెందిన వారికి కోటి రూపాయలు నుండి 5 కోట్ల వరకు ప్రాజెక్టు విలువ కు 90 శాతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తుందని తెలిపారు. మిగిలిన మొత్తం సంస్థ ప్రతినిధులు 10 శాతం భరించాలని తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి ప్రభుత్వం ఇస్తున్న ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని, ఈ అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని పరిశ్రమల అధికారులను ఆదేశించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మరియు ఆధ్వర్యంలో జరిగే డిస్ట్రిక్ట్ లెవెల్ స్టీరింగ్ కమిటీ సమావేశానికి లేదా జనరల్ మేనేజర్ , డిస్టిక్ ఇండస్ట్రీస్ సెంటర్ లకు అప్లికేషన్లను పంపాలని కోరారు. పెండింగ్లో ఉన్న పరిశ్రమల పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో పరిశ్రమల అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగి, ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయని, అందుకోసం ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జిఎం ఇండస్ట్రీస్ అశోక్ కుమార్, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ ,ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి , పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి, నేడ్కాప్ డివో వీరేంద్ర, జెడి వ్యవసాయ శాఖ వరలక్ష్మి , ఏపీఎంఐపి పిడి సుధాకర్ , ఎల్డీఎం రామచంద్రరావు , మార్కెటింగ్ ఏడీ నారాయణమూర్తి, డి సి ఎల్ వెంకటేశ్వర్లు, జడ్.ఎం మధుసూదన్ , పరిశ్రమల శాఖ డిడిలు జవహర్ బాబు, డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

**దొంగలించబడిన మొత్తం సొత్తు రికవరీ**

**20 తులాల బంగారు ఆభరణాలు, 10 తులాల వెండి ఆభరణాలు రికవరి కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్**

కర్నూలు, ఏప్రిల్ 01 (శ్రీచక్ర): కర్నూల్ నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని అమీన్ అబ్బాస్ నగర్ కు చెందిన వెంకట సుబ్బయ్య పేపర్ మిల్ లో పని చేస్తూ రిటైర్ అయ్యారు. ఒక కార్యం నిమిత్తం 2026 మార్చి 27 న కడప కి వెళ్ళాడు. బుధవారం కర్నూలు డిఎస్పీ కార్యాలయంలో నిందితుల వివరాలను వెల్లడించారు. 2026 మార్చి 29 అర్ధ రాత్రి సమయం లో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వారి ఇంటి తాళాలు పగులకొట్టి ఇంటిలోకి అక్రమంగా ప్రవేశించారు. ఇంటిలోని బీరువా తాళాలు పగులగొట్టి అందులోని సుమారు 20 తులాల బంగారు ఆభరణాలు, 10 తులాల వెండి ఆభరణాలు దొంగలించుకోపోయారన్న ఫిర్యాదుపై కర్నూలు నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు పరిచారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూల్ డిఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు నాల్గవ పట్టణ సిఐ విక్రమసింహ, కర్నూలు త్రీ టౌన్ శేషయ్య, ఎస్సై చంద్ర శేఖర్ రెడ్డి, క్రైమ్ పార్టీ పోలీసులు మురళీధర్, సుబ్బారాయుడు, వాసు, సుంకన్న, చెంచన్న, శేఖర్ లు ప్రత్యేక బృందాలుగా ఏర్ప డ్డారు. దర్యాప్తులో భాగంగా అందుబాటులో ఉన్న సీసీ టీవీ ఫుటేజ్ లను పరిశీలించారు. దొంగతనానికి పాల్పడిన నిందితులు బాలాజీ నగర్ లో నివాసముండే ఇద్దరు మైనర్ లుగా గుర్తించారు. బుధవారం ఉదయం మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద వారిని అరెస్ట్ చే?శారు. వారి నుండి దొంగతనం చేయబడిన మొత్తం సొత్తును రికవరీ చేసి వారిని జువైనల్ జస్టిస్ బోర్డు ముందు హాజరు పెట్టడమైనది. వీరు గతం లో కర్నూల్ 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లో గణేష్ నగర్ నందు ఆర్టీసీ డీఎంవారి ఇంట్లో కూడా దొంగతనానికి పాల్పడ్డారు. ఎండాకాలం అని ఇంటికి తాళాలు వేసి ఆరుబయట /ఇంటి మీద పడుకొనే వారు, బయటి ప్రాంతాలకు వెళ్ళేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మన అజాగ్రత్త దొంగలకు ఆదాయం వనరు అని, అప్రమత్తంగా ఉండాలని కర్నూలు డిఎస్పీ శ్రీ జె. బాబు ప్రసాద్ గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## టీడీపి నాయకులు పల్లెమల్లు. వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో..,

## గూడలి లో విద్యుత్ స్థంబాలు,లైట్లు ఏర్పాటు..,



కోట : ఏప్రిల్ 1 (శ్రీ చక్ర):కోట మండలంలోని గూడలి పంచాయతీ లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,యూనిట్ ఇంచార్జ్ పల్లె మల్లు వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలోగూడూరు నియోజక వర్గం శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సూచనల మేరకు గూడలిలో గత కొన్ని సంవత్సరాలుగా విద్యు స్తంభాలు సమస్య వలన గూడలి పురవీధులలో విద్యుత్ లైట్లు లేక చీకట్లో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్న సందర్భంలోప్రస్తుతం గూడలి మెయిన్, దక్షిణ పాళెం,అరుంధతి వాడ, రాజుపాలెం,కొండమిట్ట,ఎస్టీ కాలనీ నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి అన్ని వీధులలో కరెంట్ లైన్,విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశామని ఆయన అన్నారు.విద్యుత్ దీపాలు లేక రాత్రులు పాములు,తదితర విష సర్పాల బెడద ఎక్కువగా ఉండేదని,అదేవిధంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ప్రస్తుతం ఆ సమస్యను విద్యుత్ శాఖ అధికారుల సహకారంతో పూర్తి చేశామని ఆయన తెలిపారు.ఈ మేరకు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్,వెంకటకృష్ణారెడ్డి కృషితో తమ గ్రామ సమస్య తీర్చినందుకు గ్రామ ప్రజలు వారికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## వి బి పురం మండలం,దిగువ పుత్తూరు మాజీ సర్పంచ్ ఆరుముగం నూతన గృహప్రవేశం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆదిమూలం



వరదయ్యపాలెం ఏప్రిల్ 1(శ్రీ చక్ర) సత్యవేదు నియోజకవర్గం శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం ఒకవైపు ప్రజలకి ఆదరణగా నిలబడుతూ రెండవదిగా సంక్షేమ పథకం అభివృద్ధికి అడుగడుగున అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు సంక్షేమ పథకానికి ఎండనక వాననక లెక్కచేయకుండా ప్రజలే నా సేవ అంటూ ముందుకు కొనసాగుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం పెద్ద ఎత్తున ,గ్రామ పెద్దలు , యువకులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ, ఎమ్మెల్యే కార్యక్రమానికి గైర్హాజరైన వరదయ్యపాలెం ఎంపీడీవో పై ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా ఎంపీడీవో విజయమ్మపై షోకాజ్ నోటీసులు




వరదయ్యపాలెం ఏప్రిల్ 1(శ్రీ చక్ర) విధుల్లో నిర్లక్ష్యం చూపిన ఎంపీడీవో విజయమ్మకు మూడు రోజుల్లో వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేసిన జడ్పీ సీఈవో వరదయ్యపాలెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ఎమ్మెల్యే కార్యక్రమానికి అనుమతి లేకుండా గైర్హాజరైన ఎంపీడీవో విజయమ్మకు జడ్పీ సీఈవో మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేశారు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిర్యాదు మేరకు.స్పందించిన జడ్పీ సీఈవో ఈ మేరకు ఎంపీడీవో విజయమ్మకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.తరచూ విధులకు గైర్హాజరు కావడం, మండల ప్రగతి పనులకు సహకారం లేకపోగా ప్రగతి పనుల పర్యవేక్షణలో ఉదాసీనంగా వ్యవహరుంచడంతో ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తం అవుతోంది

## రామచంద్రపురం సబ్ డివిజన్లో సెక్షన్ 30 అమలు.సభలో సమావేశాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి. రామచంద్రపురం ఇంచార్జి డిఎస్పీ ప్రసాద్.

రామచంద్రపురం, ఎప్రిల్ 1( శ్రీచక్ర) రామచంద్రపురం సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నట్లుగా రామచంద్రపురం ఇంచార్జి డిఎస్పీ టి ఎస్ ఆర్ కె ప్రసాద్ పేర్కొన్నారు.ఈమేరకు విషయాన్ని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.ఎప్రిల్ 1 వ తేది నుండి 30వ తేదీ వరకు అమల్లో ఉంటుందని అన్నారు.రామచంద్రపురం సబ్ డివిజన్ పరిధిలో ఉన్న రామచంద్రపురం, ద్రాక్షారామ, పామర్రు పోలీస్ స్టేషన్ల పరిధిలో గల ప్రాంతాలకు ఇది వర్తిస్తుందని పేర్కొన్నారు.వీటి ప్రకారం ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు వంటివి జరపడానికి వీలు లేదని, అటువంటివి జరపడానికి రామచంద్రపురం పోలీసు సబ్ డివిజన్ ఎస్ డిపివో వద్ద ముందుగా అనుమతి పొందాలని పేర్కొన్నారు.ఈ విషయాన్ని ఆయా చోట్ల అందరూ గమనించి శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తీసుకుంటున్న చర్యలకు ఎప్పటిలాగే అందరూ సహకరించాలని డిఎస్పీ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.



# పల్లెల ప్రగతి ప్రజాసమస్యల పరిష్కారమే నాఆశయం

### గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంట ఎమ్మెల్యే ఆదిమూలం

వరదయ్యపాలెం ఏప్రిల్ 1(శ్రీ చక్ర) కాంబాక్కం రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం.. గోవర్ధనపురం హైస్కూల్ సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే. జయజయ ధ్వానాలు పుష్పాభిషేకంతో కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులుఎమ్మెల్యే ఘాటు వ్యాఖ్యలు::ఎస్సీ నియోజకవర్గం అనే అలుసుతో ఇసుక మట్టి కొల్లగొట్టి అక్రమ రవాణాతో సత్యవేదుని దోచుకుంటారా.ఎమ్మెల్యేగా తనకు తెలియకుండా ఎవరు అనుమతులు ఇచ్చారు.. ఎలా ఇస్తారు.చర్యలు తీసుకోకపోతే నేనే ధర్నా చేస్తా ఉద్యమం నుంచి వచా ప్రజలకు సేవ చేయడానికి వచ్చ.. 75ఏళ్ల వయసులో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల మధ్య తిరుగుతూ ప్రజాసేవ చేస్తున్నా ఎక్కడో రాజమండ్రి విజయవాడ నుంచి ఇక్కడకు వచ్చి మట్టి అక్రమరవాణాతో దోచుకుంటుంటే... తమ ఊరులో సమస్య కోసం వాహనాల్ని అడ్డుకున్న స్థానికులపైనే కేసులు నమోదు చేస్తారా.. ఇక్కడ మట్టి దోచుకోవడానికి వాళ్లెవరూ.. స్థానికుల పైనే పోలీసులు కేసులతో భయపెడుతారా,సత్యవేడుకి ఏం అభివృద్ధి చేశారని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, శంకర్ రెడ్డికి జన్మదిన వేడుకలు జరుపుకుంటున్నారు.. మట్టి ఇసుక దోచుకున్ననీదుకా.. వాళు మీ బంధువుల.. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు చేయండి పుణ్యం వస్తుంది. వాళ్ళు ఏమైనా రోడ్లు వేసారా సత్యవేదుని అభివృద్ధి చేశారా.నిధులు తెచ్చారా పార్టీ పదవుల్లో ఉన్న నాయకులకు అధికారులు ఎలా సలాం కొడతారు.ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో ఎలా పాల్గొంటారు... వారికి కూడా ప్రోటోకాల్ పాటిన్నా కొమ్ము కాస్తారా ఒక ప్రజాప్రతినిధిగా ప్రజోపయోగ అభివృద్ధి పనుల ప్రారంభానికి ఎంపీపీ గైర్హాజరు కావడం సిగ్గుచేటు.ఇలాంటి ,ప్రజాప్రతినిధులు ప్రజలకు సేవ చేయడానికి వచ్చారా.. వ్యాపారం కోసం వచ్చారా,ప్రజల కరెంట్ అవసరాలకు రాచర్లలో చమర్తి కండ్రిగ లలో సబ్ స్టేషన్ ఏర్పాటుకి పరిహారం ఇప్పించి తాను కష్టపడి నిధులు తెచ్చి సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తే అక్కడ ఉద్యోగాల కోసం ఒక్కో ఉద్యోగానికి రూ 5లక్షలు వసూల్ చేస్తున్నారు.. మీ ఇష్టానుసారంగా వ్యవహరించి నాకు బీపీ కోపం తెప్పించకండి.. అధికారులు ప్రజల కోసం పని చేయండి.. బాధ్యతగా పనిచేయండి.. నిబంధనలకు విరుద్ధంగా పార్టీ వ్యక్తులకు సలామ్ కొట్టడం, ప్రోటోకాల్ నిబంధనలను విస్మరించడం... ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధిగా ప్రభుత్వ ప్రతినిధుగా తన కార్యక్రమాల్లో అధికారులు గైర్హాజరు అయితే. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా



## పంచాయతీల్లో మండలస్థాయి అధికారులకు బాధ్యతలు కేటాయింపు..,పలు శాఖల అధికారులును ఎంపిక చేసిన ఎంపిడిఓ దిలీప్ కుమార్ నాయక్..,



కోట : ఏప్రిల్ 1 (శ్రీ చక్ర):గ్రామ పంచాయతీల పాలకవర్గాల పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం తెలిసిందే.ఎన్నికలు జరిగే వరకు పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళతాయి.ఈ మేరకు ఆయా అధికారులతో జాబితాల తయారినీ స్థానిక ఎంపిడిఓ దిలీప్ కుమార్ నాయక్ సిద్ధం చేశారు.మండలంలో మొత్తం 21 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.2021 ఫిబ్రవరి రెండు,మూడు వారాల్లో (అప్పట్లో ఉమ్మడి జిల్లా) నాలుగు దశల్లో పంచాయతీల పాలకవర్గాలకు ఎన్నికలు జరిగాయి.గెలుపొందిన సర్పంచులు,వార్డు సభ్యులు ఏప్రిల్ రెండో తేదీన పదవీ బాధ్యతలు చేపట్టారు.నేటి తో (ఏప్రిల్ రెండో తేదీ) ఐదేళ్ల పదవీ కాలం పూర్తవుతుంది.దీంతో ఆయా పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించాలని మండల అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసింది.గజిటెడ్ హోదా కలిగిన అధికారులను గ్రామ పంచాయతీలకు ప్రత్యేకాధికారులుగా నియమించాలని పంచాయతీరాజ్ శాఖ నుంచి ఆదేశాలు వచ్చాయి. ఈ మేరకు మండల అభివృద్ధి అధికారులు మండలాల్లో పనిచేస్తున్న గజిటెడ్ హోదా కలిగిన తహాశీల్దారు,ఎంపీడీఓ, ఇతర అధికారులతో జాబితాలను తయారు చేశారు.ఒకవేళ పంచాయతీలకు సరిపడ మండలస్థాయి అధికారులు లేనట్టయితే పంచాయతీస్థాయిలో సీనియర్ అధికారులను నియమించాలని నిర్ణయించారు. ఈ మేరకు వివరాలను సిద్ధం చేశారు.పంచాయతీల పాలకవర్గాలకు ఎన్నికలు జరిగే వరకు, లేదా ఆరు నెలలపాటు (ఏది ముందు అయితే అది వర్తిస్తుంది) ప్రత్యేక అధికారుల పాలన వుంటుందని స్థానిక ఎంపీడీవో దిలీప్ కుమార్ తెలిపారు.ఈ మేరకు 21 పంచాయతీలకు ప్రత్యేక అధికారులను ఈ విధంగా కేటాయించడం జరిగింది.కోట, వెంకన్నపాలెం పంచాయతీలకు ఎంపీడీవో దిలీప్ కుమార్,కేశవరం, మద్దాలి పంచాయతీలకు తాహాసిల్దార్ కటారి.జయ జయ రావు,కర్లపూడి, తిమ్మనాయుడుపాలెం పంచాయతీలకు ఎంపీడీవో ఆఫీస్ ఏవో శివకుమార్,ఊనుగుంటపాలెం, సిద్ధవరం,ఉత్తమ నెల్లూరు పంచాయతీలకు ఇరిగేషన్ ఏఈ మునిరత్నం,గూడలి,చిట్టేడు, చెందోడు,తిన్నెలపూడి పంచాయతీలకు ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ అరవింద్,నెల్లూరు పల్లి కొత్తపాలెం,అల్లంపాడు, పుచ్చలపల్లి పంచాయతీలకు ఫిషరీష్ డిపార్ట్మెంట్ అధికారి రెడ్డి నాయక్,రుద్ర వరం,జరుగుమల్లి పంచాయతీలకు ఎంఈఓ 1 శిరీష, కొక్కుపాడు,వంజివాక,కొత్తపట్నం పంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీవో షేక్.అల్లీ భాషలను నిర్ణయించడం జరిగిందని ఎంపీడీవో దిలీప్ కుమార్ తెలియజేశారు.

## నేతన్నకు చేయూత ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం. డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు



రామచంద్రపురం, ఎప్రిల్ 1 (శ్రీచక్ర) చేనేతకు చేయూతనిచ్చి మామూలు మగ్గాలకు 200 యూనిట్లు ఎలక్ట్రిక్ మగ్గాలకు 500 యూనిట్లు ఉచితంగా ఇస్తూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పాయంకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు . ఈమేరకు బుధవారం పేదలకు సేవలో భాగంగా స్వామి నగర్ గంగనాపల్లి కొవ్వాడ తదితర గ్రామాల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రలో చేనేత కార్మికులకు ఏ విధమైన భరోసా ఇచ్చారో దాన్ని ఇప్పుడు కచ్చితంగా కూటమి ప్రభుత్వం అమలు చేసిందని తెలియజేశారు. దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి దివ్యాంగులకు బాసటగా నిలిచారని, చంద్రబాబు పవన్ కళ్యాణ్ లోకేష్ సారిధ్యంలో అనేక పంచాయతీ సంస్కరణలు తీసుకురావటం సుమారు రెండు లక్షల 50 వేల ఇల్లు నిర్మించి పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చారని తెలియజేశారు .ఎంతోమందికి లబ్ధి చేకూరేలా సంక్షేమ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వంఅమలు చేస్తుందని ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి తెలియజేశారు కార్యక్రమంలో రమణ రాజీవ్ నాగబాబు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ సతీష్ రావుకు ఘన సత్కార

### సర్పంచ్ సేవలను కొనియాడుతూ సన్మానం
### గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ సతీష్ రావు





రామచంద్రపురం, ఎప్రిల్ 1 (శ్రీచక్ర)రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో చేనేత శ్రామికులు, నాయకులు ఆధ్వర్యంలో గ్రిమ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు పదవీ కాలం ముగియనున్న సందర్భంగా ఆయనను హసన్ బాద చేనేత సహకార సంఘం కార్యాలయం వద్ద ఘనంగా సత్కరించారు.గడిచిన ఐదేళ్లలో సతీష్ రావు గ్రామానికి చేసిన అనేక సేవలను కొనియాడారు . అలాగే అన్ని వర్గాల ప్రజల సమన్వయంతో గ్రామాన్ని ఐక్యంగా ఉంచడంలోను, ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు,అనేక సమాజ హిత కార్యక్రమాలు,దేశభక్తి కార్యక్రమాలు,స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర వంటి అనేక కార్యక్రమాలు ప్రజలలోకి తీసుకెళ్లి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి అందరికీ ఆదర్శవంతంగా నిలిచారని సర్పంచ్ ని కొనియాడారు. సర్పంచ్ తో పాటు అదే సామాజిక వర్గానికి చెందిన వార్డు సభ్యులు గోళ్ళ పల్లపు పద్మరాజును కూడా ఈసందర్భంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు దొంతంశెట్టి సత్యప్రకాశ్,బట్ట శ్రీనువాసు రావు, గొల్ల పల్లపు పద్మరాజు,బట్ట నాగేశ్వరరావు, కాలేపు సుబ్రహ్మణ్యం,గోరు బాబి,త్రిమూర్తులు,వి.వి.ఎస్, బట్ట సూర్యనారాయణ, నాగేశ్వరరావు,రాజు, జాన వీరభోగ వసంతరావు ఓం నమఃశివాయ, తదితర చేనేత నాయకులు, శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.తొలుత చేనేత నాయకులు దివంగత దొంతంశెట్టి విరూపాక్షం చిత్ర పటానికిసర్పంచ్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ ఐదేళ్ల పాలనలో తనకు అన్ని విధాలుగా సహకరించిన గ్రామస్థులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు

# అండ్రంగి పంచాయతీ మందుబాబులకు అడ్డా!

### ఇరువైపుల దేవాలయాలు అయినా డోంట్ కేర్
### గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు
### తాగేసిన మందు, వాటర్ బాటిల్స్ చెల్లాచెదురు
### దాతల సహకారంతో కట్టిన బెంచీలు వినియోగం
### దేవాలయం లాంటి పంచాయతీకి ఇదేం గతి
### గ్రామాల్లో బెల్టు షాపులను నియంత్రించాలి

కాజులూరు, ఎప్రిల్ 1 (శ్రీచక్ర)గ్రామాల్లో అడ్డు అదుపు లేకుండా యదేచ్ఛగా బెల్టు షాపులు నిర్వహణతో మందుబాబులు సమయం సందర్భం లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు, ఎక్కడ పడితే అక్కడ , యదేచ్ఛగా మద్యం సేవించి ఆ బాటిల్లను తాగిన చోటే వదిలేసి వెళ్లడం పరిపాటి అవుతోంది. ఇందుకు నిదర్శనం తాజాగా కాజులూరు మండలం అండ్రంగి గ్రామపంచాయతీని మందుబాబులు ఎంచుకుని తమ అడ్డాగా చేసుకుని మద్యం సేవించి తాగిన మద్యం, వాటర్, బాటిల్లను చిందరవందరగా వదిలేసి వెళ్లడంతో గ్రామస్తులు ఇదేమి ఖర్మరా బాబు అంటూ ముక్కునివేలేసుకుంటున్నారు. పంచాయతీ ఎదురుగా దాతల సహకారంతో సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేయడంతో పంచాయతీకి వచ్చిన వారితో పాటు నిత్యం ఆయా బెంచీలను వినియోగించుకుంటూ చెట్లు నీడన సేదతీరుతూ ఉంటారు. అయితే వీటినే మందుబాబులు వినియోగించుకుంటూ మద్యం సేవించి ఎక్కడపడితే అక్కడ బాటిల్లు వదిలివేయడంతో గ్రామస్తులతోపాటు సంబంధిత అధికారులు సైతం అసహనానికి గురవుతున్నారు. ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఈ పంచాయతీ కార్యాలయానికి ఒకవైపు గ్రామ దేవతగా పిలవబడే గొల్లాలమ్మ తల్లి ఆలయం, మరోవైపు భారీ స్థాయిలో ఏర్పాటుచేసిన ఆంజనేయస్వామి విగ్రహం ఉంది. ఎక్కడ నిత్యం భక్తులు ఆంజనేయ స్వామికి పూజలు నిర్వహిస్తూ ఉంటారు. అలాగే గొల్లాలమ్మ తల్లిని కూడా గ్రామస్తులతో పాటు వివిధ గ్రామాల నుండి అటువైపు వెళ్లే వారు దర్శించుకుంటూ ఉంటారు. ఇలాంటి పవిత్రమైన దేవాలయాలు ఉన్న మధ్యలో పంచాయతీ కార్యాలయాన్ని మందుబాబులు ఎంచుకొని విచ్చలవిడిగా మద్యం సేవించి చెత్తాచెదారం బాటిల్స్ వదిలేయడాన్ని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అయితే ఇటీవల గ్రామ సచివాలయాన్ని మరో చోటుకు మార్చడంతో ప్రస్తుతం ఈపంచాయతీ కార్యాలయాన్ని ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్ గా ఉపయోగిస్తున్నారు.గ్రామంలో నేతలు ఉన్నప్పటికీ ఇలాంటి దుశ్చర్యలను ఖండించకపోవడంతో మందుబాబులకు మరింతగా స్వేచ్ఛ లభిస్తుందనడంలో సందేహం లేదు. కాగా పవిత్రమైన దేవాలయం లాంటి పంచాయతీని ఇలా తమ అడ్డగా చేసుకొని మద్యం సేవిస్తున్న మందుబాబులకు చెక్ పెట్టాలని గొల్లపాలెం పోలీసులను కోరుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పోలీస్ టికెట్ ఏర్పాటు చేసి మందుబాబుల ఆగడాలను అరికట్టాలని, అలాగే గ్రామాల్లో విచ్చలవిడిగా యదేచ్చేయగా కొనసాగుతున్న బెల్టు షాపులను సైతం నియంత్రించాలని, గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.





# హసన్ బాద సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ.



రామచంద్రపురం, ఎప్రిల్ 1 (శ్రీచక్ర)రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో కూటమి నాయకులతో కలిసి సచివాలయం సిబ్బంది ఎన్.టి.ఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొల్లం సత్తిరాజు,చోడిశెట్టి పాండురంగారావు,గొల్లపల్లి సుబ్బారాయుడు,ఇంటి వీరబాబు,నున్న మణికంఠ తదితర కూటమి నాయకులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత



జీలుగుమిల్లి ఏప్రిల్ 1 (శ్రీ చక్ర) జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెం నుండి కొయ్యలగూడెం పౌల్ట్రీ ఫారం కు ంఖ 39 ుజ 29 59 నంబర్ గల ఐషర్ వ్యాన్ లోఅక్రమంగా తరలిస్తున్న 60 బస్తాల పిడిఎస్ బియ్యాన్ని సివిల్ సప్లై డిటి .ఎస్ వెంకటరమణ మరియు ఎస్ఐ క్రాంతి కుమార్ ఆకస్మికంగా దాడి చేసి ముగ్గురు నిందితులను అదుపులో తీసుకొని స్వాధీన పరుచుకున్న పిడిఎస్ బియ్యం విలువ సుమారు 3000 కేజీల బియ్యం కు 3,20,000 రూపాయలు గా నిర్ధారించడం జరిగిందని. సదరు ముగ్గురు ముద్దాయిలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు . ఈ దాడిలో వీఆర్వో మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## జలజీవన్ మిషన్ పనులను పరిశీలించిన కలెక్టర్



మార్కాపురం ఏప్రిల్ 1 (శ్రీ చక్ర)మార్కాపురం మండలం గొట్టిపడియ వద్ద రూ.1290 కోట్లతో జరుగుతున్న జల జీవన్ మిషన్ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత పరిశీలించారు. జిల్లాలో తాగునీటి పరిష్కారం కోసం చేపట్టిన ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు చేస్తున్న విధానం, ఇంతవరకు పూర్తయిన పనులు, చేయాల్సిన వాటిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో పనులు ఆలస్యం చేయవద్దని అధికారులకు హుకుం జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ సురేష్‌బాబు, ఆర్డీవో ప్రభాకర్, తహసీల్దార్ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు లబ్ధిదారులకు అందజేసిన తెలుగుదేశం పార్టీ.వార్డు అధ్యక్షులు ధనికుల హరిబాబు



మార్కాపురం ఏప్రిల్ 1 ( శ్రీ చక్ర)మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో గల 16వ వార్డు భగత్ సింగ్ కాలనీ నందు శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశానుసారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం వార్డు అధ్యక్షులు ధనంకుల హరిబాబు యాదవ్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోటను ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి లబ్ధిదారులకు ప్రతి నెల ఒకటో తారీఖున పింఛన్ సొమ్మును అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పంట సుబ్బారావు పొన్న తోట శ్రీనివాస చార్యులు , కొమ్మెర ఏడుకొండలు కాయకాకుల బాల గురవయ్య పంట వెంకటసుబ్బయ్య తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు సచివాలయం సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీలో మంత్రి సుభాష్ తండ్రి సత్యం.





రామచంద్రపురం, ఎప్రిల్ 1 (శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలోని వివిధ వార్డుల్లో ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లను మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం కూటమి నాయకులతో కలిసి పంపిణీ చేశారు. 13వ వార్డు, 15వ వార్డు, 24, 25 వ వార్డు పరిధిలో లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. పింఛనుదారులతో మాట్లాడి వారి ఆరోగ్య, క్షేమ, సమాచారాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ప్రభుత్వం అందజేస్తోందన్నారు.దేశం మొత్తం మీద అత్యధికంగా పింఛన్లు ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పరిపాలనకు నిదర్శనం అన్నారు. ప్రతి నెలా సమయానికి పింఛన్లు అందించడం ద్వారా ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగు నింపుతోందన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తుందని సత్యం పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు మేడిశెట్టి సూర్యనారాయణ, దంగేటి గౌరీ శంకర్, కంచుమర్తి బాబురావు, గడి గోవిందు, వాసంశెట్టి బాల, ఏసుదాసు, గుబ్బల వెంకటరమణ, పదంమూర్తి, వాసంశెట్టి చంద్రశేఖర్, ప్రకాష్, వార్డు నాయకులు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి పై మాజీ సీఎం వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





జీలుగుమిల్లి ఏప్రిల్ 1 (శ్రీచక్ర)లోక్ సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించడం ఆశ్చర్యకరమని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. పారదర్శకంగా, అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చెందుతున్న అమరావతిపై అనవసర విమర్శలు చేయడం సరైంది కాదని ఆయన విమర్శించారు.అమరావతి నిర్మాణంపై భారీ స్థాయిలో అవినీతి జరిగిందని ఆరోపించడం ద్వారా ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఏవైనా అనుమానాలు ఉంటే అసెంబ్లీలో చర్చించాల్సింది పోయి బయట మాట్లాడడం ప్రజాస్వామ్య పద్ధతి కాదని సూచించారు. అసెంబ్లీలోకి రాకుండా బయట ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని ఆయన అన్నారు.రాష్ట్రానికి రాజధాని అనే భావన రాజ్యాంగంలో లేదని చెప్పడం, మరోవైపు మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకురావడం పరస్పర విరుద్ధమని విమర్శించారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాలను కలిపి కొత్త పేర్లతో సూచనలు చేయడం అసంబద్ధమని వ్యాఖ్యానించారు. జగన్ వ్యవహారం చూస్తుంటే బాధ్యత లేకుండా మాట్లాడుతున్నట్లు అనిపిస్తోందని అన్నారు.ఇక ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని ప్రశంసించారు. పంచాయతీరాజ్ శాఖకు జాతీయ స్థాయిలో వచ్చిన అవార్డులు కనిపించకపోవడం ఆశ్చర్యకరమని పేర్కొన్నారు. గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, “అడవి తల్లి బాట” వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు

# మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారిచే ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభం.






మార్కాపురం ఏప్రిల్ 1 (శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా కేంద్రంలోని దోర్నాల బస్టాండ్ దగ్గర మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి అధ్యక్షతన దాతల సహకారంతో మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ఈవో గోలమారి శ్రీనివాస్ రెడ్డి, వివేకానంద విద్యాపీఠం అధ్యక్షులు పేరం పెద్ద సత్యనారాయణ, శ్రీమతిగుంటక వనజాక్షి చెన్నారెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున ఎన్నో మంచి పనులు చేస్తుందని అదేవిధంగా నేడు చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి సేవా సంస్థ అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి మాట్లాడుతూ మార్కాపురం పట్టణ ప్రజలకు గ్రామ ప్రజలందరికీ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం తిరుణాల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎండాకాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం మన సంస్కృతిలో ఒక గొప్ప సేవా కార్యక్రమం. ఈ కాలంలో తీవ్ర ఎండల వల్ల ప్రజలు, ముఖ్యంగా ప్రయాణికులు, కూలీలు, పేదవారు ఎక్కువగా ఇబ్బందులు పడుతుంటారు. అలాంటి సమయంలో చలివేంద్రం ద్వారా చల్లని తాగునీరు, మజ్జిగ, పానకాలు అందించడం వాళ్లకు ఎంతో ఉపశమనం కలిగిస్తుంది.చలివేంద్రం ఏర్పాటు చేయడం అనేది కేవలం దాహం తీర్చడం మాత్రమే కాదు, మన మనసులోని మానవత్వాన్ని, దయాగుణాన్ని బయటపెట్టే ఒక మంచి అవకాశం కూడా. చిన్న సహాయం అయినా, అది ఒకరి ప్రాణాలకు ఉపశమనం ఇవ్వగలదు. అందుకే ప్రతి ఒక్కరూ తమ వంతుగా చలివేంద్రాల ఏర్పాటులో పాల్గొనాలి.మన గ్రామం, మన ప్రాంతం చల్లగా ఉండాలంటే మన హృదయాలు కూడా చల్లగా ఉండాలి. ఈ ఎండాకాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి సేవా భావాన్ని చాటుదాం. ఈ కార్యక్రమంలో కోశాధికారి.తడికమల్లశ్రీనివాసులు,అనుమల ఆంజనేయులు, ూంఒ, పి. చెంచయ్య,పి వి కృష్ణారావు, ఖీఐఉ,బచ్చు సుబ్రహ్మణ్యం భీమవరం వెంకటేశ్వర రెడ్డి గంగిశెట్టి కిరణ్,ఆ''మహబూబ్ భాష,చంద్రశేఖర్,మరియు మానవత సభ్యులు మహిళ సభ్యులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ.. జనరల్ సెక్రెటరీగానియామక పత్రాన్ని అందజేసినజిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహబూబ్ వలి



మార్కాపురం ఏప్రిల్ 1( శ్రీ చక్ర)మార్కాపురం ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జనరల్ సెక్రటరీగా మరియు నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ గా నియామక పత్రాలు అందజేసిన డాక్టర్ షేక్ మహబూబ్ వలిఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జనరల్ సెక్రెటరీ గా షేక్ అబ్దుల్లా మరియు మార్కాపురం నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ గా షేక్ ఖాసిం వలి లకు నియామక పత్రాలు అందజేసిన ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి. మరియు కేకేసి మార్కాపురం నియోజకవర్గ అధ్యక్షులుగా షేక్ ఇమ్రాన్ నియమితులయ్యారు, మార్కాపురం పట్టణ కేకేసి అధ్యక్షులుగా షేక్ నాగూర్ భాష నియమకం అయ్యారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు షేక్ రెహానా బాను, ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్‌గా దొండేటి పెద్ద రామిరెడ్డి.రామిరెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు..



మార్కాపురం ఏప్రిల్ 1(. శ్రీ చక్ర)మార్కాపురం..ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖకు అనుబంధంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ మార్కాపురం జిల్లా కోఆర్డినేటర్‌గా దొండేటి పెద్ద రామిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దాసరి శ్రీనివాసులు,రిటైర్డ్ ఐఏఎస్ అధికారిక నియామక పత్రాన్ని విడుదల చేశారు. ఈ నియామక పత్రాన్ని ఈరోజు హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ స్టేట్ కోఆర్డినేటర్ సందిరెడ్డి కొండలరావు ద్వారా అందుకోవడం జరిగింది. హిందూ సంస్కృతి పరిరక్షణ, సనాతన ధర్మ ప్రచారం, యువతలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడం, ధార్మిక విలువల పట్ల అవగాహన కల్పించడం వంటి లక్ష్యాలతో హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ నిరంతరం పనిచేస్తుంది..ఈ కార్యక్రమాలను గ్రామ స్థాయి నుంచి మండల,జిల్లా స్థాయి వరకు విస్తరించేందుకు కోఆర్డినేటర్ల పాత్ర ఎంతో కీలకం.ఈ నేపథ్యంలో మార్కాపురం జిల్లా కోఆర్డినేటర్‌గా నియమితులైన దొండేటి పెద్ద రామిరెడ్డి తన అనుభవం, నిబద్ధతతో ట్రస్ట్ కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తారని ట్రస్ట్ ఆశాభావం వ్యక్తం చేసింది..ఈ సందర్భంగా దొండేటి పెద్ద రామిరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దాసరి శ్రీనివాసులు,స్టేట్ కోఆర్డినేటర్ సందిరెడ్డి కొండలరావు కి కృతజ్ఞతలు తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణ, ప్రచారం కోసం అంకితభావంతో పనిచేస్తూ, ట్రస్ట్ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని చెప్పారు.జిల్లా వ్యాప్తంగా ఆలయాల అభివృద్ధి,ధార్మిక కార్యక్రమాల విస్తరణ, యువతలో సంస్కార బోధనపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు.ఈ నియామకం ద్వారా మార్కాపురం జిల్లాలో హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ కార్యకలాపాలు మరింత వేగం పొందుతాయని,భక్తులకు మరింత చేరువ కావడంతో పాటు ధార్మిక చైతన్యం పెరుగుతుంది.రామిరెడ్డి జిల్లా కో ఆర్డినేటర్ గా నియామకం పట్ల జిల్లాలోని పలువురు ఆధ్యాత్మికవేత్తలు,ధార్మిక సంస్థలు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల పంపిణీజిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

**బొమ్మనహాల్ మండల కేంద్రంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్..**

అనంతపురనీ– బొమ్మనహాల్ మండల కేంద్రంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొని స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో పెన్షన్ వల్ల ఉపయోగం ఉందా, ఒకటవతేదీ పెన్షన్ వస్తోందా, సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారా, మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, తదితర వివరాలను ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారని, పెన్షన్ డబ్బులు తమకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు.– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటవ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని, అందులో భాగంగా ఈరోజు పెన్షన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో సజావుగా పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరుగుతోందని తెలిపారు. పెన్షన్ల పంపిణీ పూర్తి స్థాయిలో చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు పలు సమస్యలను తెలియజేయగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.– అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులతో, సిబ్బందితో మాట్లాడి వైద్య సేవలు, పనితీరుపై ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. చేయడం లేదని సంబంధిత అంగన్వాడి వర్కర్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సమస్యలు, జాయింట్ ఎల్పియంల సమస్యలను రైతులు తెలుపగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## ఈ ఆకుతో ఒక్క రాత్రిలోనే మీ జుట్టు నల్లగా మారిపోతుంది




ఉరుకుల పరుగుల జీవితం, మితిమీరిన మానసిక ఒత్తిడి, కలుషితమైన గాలి.. వెరసి నేటి తరాన్ని వేధిస్తున్న అతిపెద్ద సమస్య 'అకాల నెరుపు'. పాతికేళ్లు నిండకముందే తల మెరిసిపోతుంటే, ఆందోళనతో మార్కెట్లో దొరికే రసాయన డైల వైపు పరుగులు తీస్తున్నారు యువత.అయితే, ఆ తాత్కాలిక రంగు కంటికి చేటు, చర్మానికి అలర్జీ, జుట్టుకు శాశ్వత నష్టం కలిగిస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో, మన పూర్వీకులు అందించిన ఒక అద్భుత ప్రక్రియ ఇప్పుడు మళ్ళీ వెలుగులోకి వచ్చింది. కేవలం ఒకే ఒక్క ఆకుతో నెరిసిన జుట్టును కుదుళ్ళ నుంచి నల్లగా మార్చుకోవచ్చని ఆయుర్వేద విశ్లేషణలు చెబుతున్నాయి. ఆయుర్వేద శాస్త్రంలో 'భృంగరాజ్'గా పిలవబడే గుంటగలగర ఆకు జుట్టు సంరక్షణలో అపర సంజీవనిలా పనిచేస్తుంది. ఇందులో ఉండే సహజ వర్ణద్రవ్యాలు తెల్ల జుట్టుపై కేవలం రంగు పూతలా కాకుండా, వెంట్రుకల లోపలి మెలనిన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. సాధారణంగా తెల్ల, పసుపు రంగు పూలు పూసే గుంటగలగర మొక్కలు కనిపిస్తుంటాయి. కానీ, కేశ సంరక్షణ విషయంలో పసుపు రకం మొక్కకు ఉన్న శక్తి అసమానమని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఈ ఆకును ఉపయోగించే విధానం కూడా అత్యంత ఆసక్తికరంగా ఉంటుంది. గుప్పెడు గుంటగలగర ఆకులకు, కొద్దిగా గోరింటాకు, ఉసిరి పొడిని చేర్చి మెత్తని పేస్ట్‌లా చేయాలి. ఈ మిశ్రమాన్ని ఒక ఇనుప పాత్రలో రాత్రంతా నానబెట్టడమే అసలైన విశ్లేషణాత్మక మలుపు. ఇనుముతో ఈ మూలికలు జరిపే రసాయనిక చర్య వల్ల ఆ పేస్ట్ తీవ్రమైన నలుపు రంగును సంతరించుకుంటుంది. మరుసటి రోజు దీనిని తలకు పట్టించి, గంట తర్వాత స్నానం చేస్తే.. మొదటిసారికే అద్భుతమైన మార్పు కనిపిస్తుంది. ఇది పైపై రంగు కాకుండా, కుదుళ్ళకు పోషణను అందిస్తూ జుట్టును దృఢంగా మారుస్తుంది. కరివేపాకు హెయిర్ స్ప్రే.. ఇలా చేస్తే జుట్టు వద్దన్నా పెరుగుతుంది..! తైలంతో శాశ్వత పరిష్కారం.. కేవలం ప్యాక్ మాత్రమే కాకుండా, గుంటగలగర ఆకులతో తయారయ్యే ప్రత్యేక తైలం జుట్టు రాలడాన్ని అడ్డుకోవడంలో మేటి అని నిరూపితమైంది. ఆవరంపూలు, గుంటగలగర పొడిని కొబ్బరి నూనెలో వేడి చేసి తయారుచేసే ఈ నూనె, జుట్టుకు సహజ మెరుపును ఇస్తుంది. ఈ సహజ పద్ధతి వల్ల మరో అదనపు ప్రయోజనం ఏమిటంటే.. గుంటగలగరలోని చలువ చేసే గుణం కంటి చూపును మెరుగుపరచడమే కాకుండా, శరీర ఉష్ణోగ్రతను సమతుల్యం చేస్తుంది. రసాయనాలతో నిండిన ఖరీదైన హెయిర్ డైల వెనుక వెచ్చించే డబ్బు, సమయం కంటే.. ప్రకృతి సిద్ధమైన ఈ సులభమైన మార్గం ఆరోగ్యానికి, అందానికి ఎంతో సురక్షితం. ఒక్కసారి దీని రుచి చూస్తే, ఇక జీవితాంతం మీరు కృత్రిమ రంగుల జోలికి వెళ్లరనడంలో అతిశయోక్తి లేదు.

## ఖాళీ కడుపుతో తేనే కలిపిన గోరువెచ్చని నీటిని తీసుకుంటే చాలు



తేనె తీపి పదార్థమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలున్న ఔషధం కూడా. చక్కెరకు ప్రత్యామ్నాయంగా ఇది శ్రేష్ఠం. తేనె అందించే ఆరోగ్య ప్రయోజనాలను ఇప్పుడు చూద్దాం. తేనెటీగలు పూల మకరందం నుండి తేనెను సేకరించి తయారుచేస్తాయి; రుచి, రంగు పూల రకాన్ని బట్టి మారుతాయి. ఒక టేబుల్‌స్పూన్ తేనెలో 64 కేలరీలు, 17 గ్రాముల ఫ్రక్టోజ్, గ్లూకోజ్, మాల్టోజ్, సుక్రోజ్ ఉంటాయి. తేనెలో ఫైబర్, కొవ్వు, ప్రోటీన్ దాదాపు ఉండవు. విటమిన్లు, ఖనిజాలు ఒకశాతం కంటే తక్కువే. ఖాళీ కడుపుతో తేనె కలిపిన గోరువెచ్చని నీటిని తీసుకున్నా వీటి ప్రయోజనాలు శరీరానికి అందుతాయి. లేత రంగు తేనెల్లో బయోయాక్టివ్ ప్లాంట్ సమ్మేళనాలు, యాంటీఆక్సిడెంట్లు అధికం, ముదురు రంగు తేనెల్లో ఇంకా ఎక్కువ. తేనె ఆర్గానిక్ ఆమ్లాలు, ఫినోలిక్ సమ్మేళనాలు (ఫ్లేవనాయిడ్లు) వంటి అనేక ముఖ్యమైన యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. ఈ సమ్మేళనాల మిశ్రమం తేనెకు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ గుణాన్ని ఇస్తుంది. బక్‌వీట్ తేనె రక్త ఆక్సిజనేషన్ ఇండెక్స్‌ను పెంచుతుంది. ఇది గుండెపోటు, స్ట్రోక్, కొన్ని క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించి కళ్ళ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. " తేనెను టేబుల్ షుగర్‌కు బదులుగా వాడటం టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారిలో హృదయ సంబంధ సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇది చెడు ఎల్డీఎల్, ట్రైగ్లిజరైడ్స్, మంటను తగ్గించి మంచి హెచ్డీఎల్ ను పెంచుతుంది. తేనె చక్కెర స్థాయిని పెంచినా, సాధారణ షుగర్ కంటే చాలా తక్కువ ప్రభావం చూపుతుంది. డయాబెటిస్ ఉన్నవారు తేనెను జాగ్రత్తగా, మితంగా వాడాలి. కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారాలను పరిమితం చేయాలి. మార్కెట్‌లోని కొన్ని తేనె ఉత్పత్తులు సిరప్‌తో కలుపబడి స్వచ్ఛమైన తేనె పోషకాలను కోల్పోతాయి. ఎలివేటెడ్ ట్రైగ్లిజరైడ్స్ గుండె వ్యాధులు, టైప్ 2 డయాబెటిస్‌కు కారణం అయ్యే ఇన్సులిన్ రెసిస్టెన్స్‌కు ప్రమాదకరం. చక్కెర, శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లతో ఇవి పెరుగుతాయి. చక్కెర ప్రత్యామ్నాయంగా తేనెను క్రమం తప్పకుండా తీసుకోవడం ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గిస్తుంది. తేనెలో చక్కెర కంటే 11- 19 శాతం తక్కువ ట్రైగ్లిజరైడ్ ఉంటుందని శాస్త్రీయంగా నిరూపితమైంది కూడా. రోజువారీ తేనె వాడకం శరీర ట్రైగ్లిజరైడ్లను తగ్గిస్తుందిఇవి గుండె వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. యాంటీఆక్సిడెంట్లు ధమనులను విడదీసి రక్త ప్రవాహాన్ని పెంచుతాయి. రక్తం గడ్డకట్టడాన్ని నివారిస్తాయి. గాయాలు, కాలిన గాయాలకు తేనెను పూతగా పూయడం ఈజిప్ట్ కాలం నుండే ఉంది. నేటికీ సాధారణం. విస్తృత కాలిన, శస్త్రచికిత్స అనంతర లోతైన, సోకిన గాయాల నయం రేటు 43.3 శాతం." పిల్లల్లో ఎగువ శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల వల్ల వచ్చే దగ్గు నిద్ర, జీవన నాణ్యతను ప్రభావితం చేస్తుంది. దగ్గు మందులు ఎప్పుడూ ప్రభావవంతం కావు, దుష్ప్రభావాలుంటాయి. తేనె దగ్గుకు మంచి ప్రత్యామ్నాయంగా పని చేస్తుంది. తేనె సాధారణ దగ్గు మందుల కంటే మెరుగ్గా పనిచేసి వాటి లక్షణాలు దూరం చేస్తుంది. మంచినిద్ర పట్టడానికి కారణమౌతుంది. బొటులిజం ప్రమాదం వల్ల ఒక సంవత్సరం లోపు పిల్లలకు తేనె మానివేయాలి.

## నయా స్టైల్ లో ఎగ్ మసాలా కర్రీ.. ఇదొక్కడి యాడ్ చేస్తే టేస్ట్ అద్దిరిపోద్ది..!



రోజుకో గుడ్డు తినాలి అని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. గుడ్డులో అనేక పోషకాలు దాగి ఉన్నాయి. రోజూ గుడ్డు తినడం ద్వారా అనేక అనారోగ్య సమస్యల నుంచి బయటపడొచ్చని నిపుణులు వెల్లడిస్తున్నారు. అందుకే గుడ్డును పరిపూర్ణమైన ఆహారం అంటారు. ఇక గుడ్డుతో అనేక రకాల వంటలు చేసుకుంటారు. గుడ్డు పులుసు, ఫ్రై ఇలా వివిధ పద్దతుల్లో వంట చేసుకుంటారు. అయితే అఫ్ఘానీ స్టైల్ లో ఎగ్ కర్రీ ఎప్పుడైనా ట్రై చేశారా..? సూపర్ టేస్టీగా ఉండే ఈ ఎగ్ మసాలా కర్రీని ఈజీగా తయారు చేసుకోవచ్చు.. నయా స్టైల్ ఎగ్ మసాలా కర్రీ తయారీకి కావాల్సిన పదార్థాలు చూస్తే.. గుడ్లు ఉడకపెట్టినవి, పచ్చిమిర్చి, ఉల్లిపాయలు, వెల్లుల్లి, పెరుగు, జీడిపప్పు, కరివేపాకు, అల్లం పేస్టు, షాజీరా, లవంగాలు, దాల్చిన చెక్క, ఉప్పు, కొత్తిమీర తరుగు తీసుకోవాలి. ఎగ్ మసాలా కర్రీ తయారీ విధానం చూస్తే.. ముందుగా ఎగ్స్ ను ఉడకపెట్టుకోవాలి. గుడ్లు ఉడికేలోపు పచ్చిమిర్చి, ఉల్లిపాయల్ని సన్నగా కట్ చేసుకోవాలి. అలాగే కొత్తిమీర తరుక్కోవాలి. ఇప్పుడు స్టవ్ ఆన్ చేసుకుని కడాయి పెట్టి నూనె పోయాలి. నూనె వేడెక్కిన తర్వాత అందులో ఉల్లిపాయ ముక్కలు, జీడిపప్పు, వెల్లుల్లి, పచ్చిమిర్చి వేయాలి. ' ఇప్పుడు ఉల్లిపాయ, జీడిపప్పుల మిశ్రమం, కొత్తిమీర వేసి పేస్టు మాదిరి చేసుకోవాలి. కర్రీ కోసం అదే గిన్నెలో నూనె పోసి షాజీరా, లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క వేయాలి. ఆ మిశ్రమంలోనే అల్లం పేస్టు, ఉల్లిపాయ పేస్టు వేసి వేయించుకోవాలి. ఇప్పుడు పెరుగు, పసుపు, తగినంత ఉప్పు వేయాలి. అందులోనే ఉడికించిన ఎగ్స్ వేసి ఉడికించుకోవాలి. చివరగా మసాలా వేస్తే సరి.. సూపర్ టేస్టీ ఎగ్ మసాలా కర్రీ సిద్ధం..

## కొబ్బరి నీళ్లు ఎబ మజ్జిగ – రెండింటిలో వేసవిలో ఏది బెస్ట్..!!



వేసవిలో ఎండలు పెరుగుతున్నాయి. ఎండల తీవ్రతకు శరీరం త్వరగా డీహైడ్రేట్ అవుతుంది. ఈ సమయంలో వేడి తీవ్రత తట్టుకోవడానికి నిమ్మ రసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, కర్బూజా జ్యూస్ తీసు కోవడం చాలా మంచిది. వేసవి కాలంలో మజ్జిగ, కొబ్బరి నీళ్లకు చాలా ప్రాధాన్యతనిస్తారు. మరి ఈ రెండింటిలో శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఏవి ఉంచుతాయనే అంశంలో పలువురిలో సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇవి రెండూ కూడా శరీరానికి మంచివే అయినప్పటికీ ఈ రెండు పానీయాల పోషక విలువలు, వాటిని తీసుకునే సమయం ఆధారంగా శరీరానికి కలిగే లాభాలు ఉంటాయని నిపుణు లు చెబుతున్నారు.బ వేసవిలో కొబ్బరి నీరు తాజాగా తీసుకుంటేనే ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. దీన్ని ఎక్కువసేపు నిల్వ ఉంచడం లేదా చల్లబరచడం వల్ల దాని ప్రభావం తగ్గుతుంది. మరోవైపు మజ్జిగలో జీలకర్ర, ఉప్పు, మిరియాలు వంటి పదార్థాలు కలిపితే దాని పోషక విలువలు, రుచి మరింత మెరుగు అవుతాయి. కొబ్బరి నీరు తక్కువ కేలరీలతో ఉండి, పొటాషియం వంటి ఎలక్ట్రోలైట్స్ సమృద్ధిగా అందిస్తుంది. ఖాళీ కడుపుతో తీసుకుంటే ఇది శరీరాన్ని వేగంగా హైడ్రేట్ చేస్తుంది. మజ్జిగ శరీరా నికి చల్లదనాన్ని అందించడంతో పాటు జీర్ణక్రియకు మేలు చేస్తుంది. ఇందులో లాక్టిక్ యాసిడ్ ఉండటం వల్ల ప్రోబయోటిక్ ప్రయోజనాలు లభిస్తాయి. ఈ రెండు పానీయాలను సరైన సమయా ల్లో తీసుకుంటే మరింత ప్రయోజనం ఉంటుంది.వేసవిలో శరీరానికి ప్రయోజనకరంగా అదే విధంగా మజ్జిగ తీసుకోవడం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బయట నుంచి వచ్చినప్పుడు లేదా వ్యాయామం తర్వాత కొబ్బరి నీరు తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్స్ అందుతాయని నిపుణులు సూచిస్తున్నారు. కొబ్బరి నీరు ఎనర్జీ డ్రింక్స్ కంటే శరీరానికి ఎక్కువగా మేలు చేస్తుంది. రోజువారీ హైడ్రేషన్ కోసం ఈ రెండు పానీయాలను మారుస్తూ తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. ప్రతి పానీయం శరీరంలో వేర్వేరు విధంగా పనిచేస్తూ అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఇక వేసవిలో ఈ పానీయాలను వివిధ రకాలుగా తీసుకోవచ్చు. జీలకర్ర, పుదీనాతో మజ్జిగ తయారు చేస్తే చల్లదనంతో పాటు జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కొబ్బరి నీటిలో నిమ్మరసం కలిపితే విటమిన్ అ పెరుగుతుంది. కొబ్బరి నీరు, మజ్జిగ రెండూ శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే వీటిని సరైన విధానంలో పరిమితంగా తీసుకోవటం ద్వారా వేసవిలో అవసరమైన ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుంది.



## పచ్చికారం సొరకాయ కూర.. ఇలా చేస్తే అసలే వదిలిపెట్టరు!


ఆధునిక కాలంలో గృహిణులు వేగంగాను, రుచికరంగానూ వండే వంటకాలను తయారు చేయడం కోసం తెగ వెతుకుతున్నారు. అటువంటి వాళ్ళు వేగంగా వండుకోగలిగిన పచ్చిమిర్చి కారంతో సొరకాయ కూరని వండి తింటే అది రుచిలో అద్భుతంగా ఉండటమే కాకుండా, కేవలం పది నిమిషాల్లోనే రెడీ అవుతుంది పచ్చికారం సొరకాయ కూర తినడానికి సూపర్ గా అనిపించే తక్కువ సమయంలో రెడీ అయ్యే సొరకాయ కూరని ఏ విధంగా తయారు చేయాలో తెలుసుకుందాం. సొరకాయ కూరను కారప్పొడితో కాకుండా పచ్చిమిర్చి కారంతో తయారు చేస్తే చాలా రుచిగా ఉంటుంది.ఇలా వండి తినటం ఆరోగ్యం కూడా.. కావలసిన పదార్థాలు సొరకాయ- లేతది 1 కట్ చేసి పెట్టుకున్న ముక్కలు ఉల్లిపాయ- 1 సన్నగా తరిగిన ముక్కలు పచ్చిమిరపకాయలు- ఆరు అల్లం- అంగుళం ముక్క పసుపు- అర స్పూన్ ఉప్పు- ఒకటిన్నర స్పూన్ పోపు గింజలు- ఒక స్పూన్ నూనె- రెండు స్పూన్లు కరివేపాకు- రెండు రెమ్మలు కొత్తిమీర- కొద్దిగా



తయారీ విధానం ముందుగా స్టవ్ వెలిగించి కుక్కర్ పెట్టుకొని, కుక్కర్లో రెండు స్పూన్ల నూనె వేసి, నూనె వేడి అయిన తర్వాత పోపు గింజలు వేసి, ఆపై కరివేపాకు వేసి వేయించాలి. ఆ తర్వాత అందులో ఉల్లిపాయ ముక్కలు కూడా వేసి, ఉల్లిపాయలు మగ్గిన తర్వాత అందులో కట్ చేసి పెట్టుకొన్న సొరకాయ ముక్కలను వేసి కలపాలి కుక్కర్ లో ఇలా వండండి ఆపై అందులో కొద్దిగా పసుపు, రుచికి సరిపడా ఉప్పు వేసి కలిపిన తర్వాత, పచ్చిమిరపకాయలు అల్లం ముక్కను, గ్రైండర్ లో వేసి పేస్ట్ గా చేసి, ఈ పేస్టును కూరలో ఆడ్ చేయాలి. సొరకాయ బాగా లేతగా ఉంటే అందులోనే నీరు ఊరుతుంది. అలా నీరు ఊరక పోతే కొద్దిగా నీటిని యాడ్ చేసి కుక్కర్ మూత పెట్టి మూడు విజిల్స్ వచ్చేవరకు ఉడికించుకోవాలి. ఇలా చేస్తే అన్నం మెతుకు కూడా వదిలిపెట్టరు తక్కువ సమయంలో పచ్చికారం సొరకాయ కూర రెడీ కుక్కర్ మూడు విజిల్స్ అయిపోయిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసి, ఆపై విజిల్ వదిలిన తర్వాత మూత తీసి మళ్లీ స్టవ్ వెలిగించి ఒక రెండు నిమిషాల పాటు ఉడికించుకోవాలి. ఇదే సమయంలో కొద్దిగా కొత్తిమీరను కూడా ఆడ్ చేసుకోవాలి. కేవలం పది నిముషాలలోనే రుచికరమైన పచ్చికారం సొరకాయ కూర రెడీ అవుతుంది.

## గంటల తరబడి కూర్చొని పని చేస్తున్నారా..? సైలెంట్ కిల్లర్, ఈ లక్షణాలు కనిపిస్తే..!!

ప్రస్తుత కాలంలో ఆఫీసు పనులైనా, ఆన్‌లైన్ చదువులైనా గంటల తరబడి కంప్యూటర్లు, ల్యాప్ టాప్‌ల ముందు కూర్చోవడం సర్వసాధారణమైపోయింది. అయితే, కదలకుండా ఒకే చోట ఎక్కువ సేపు కూర్చోవడం అనేది 'సైలెంట్ కిల్లర్'లా మారుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలా కూర్చోవడం వల్ల శరీరానికి హాని కలుగుతుంది. నిపుణుల ప్రకారం, ఎక్కువసేపు కూర్చోవడం వల్ల కండరాలు బలహీనపడతాయి, వెన్నెముకపై ఒత్తిడి పెరుగుతుంది. దీని వల్ల నడుము నొప్పి, రక్త ప్రసరణ సరిగా జరగక చేతులు, కాళ్లలో వాపు కూడా రావచ్చు. అయితే, కొన్ని లక్షణాలు కనిపిస్తే మాత్రం అలర్ట్ కావాలని నిపుణులు సూచిస్తున్నారు. ఎక్కువ సేపు కూర్చోవడం కారణంగా శరీర కదలిక లేకపోవడం వల్ల కండరాలు పటుత్వాన్ని కోల్పోతాయి. ముఖ్యంగా వెన్నెముకపై ఒత్తిడి పెరిగి తీవ్రమైన వెన్ను, నడుము నొప్పులకు దారితీస్తుంది. కాళ్లు, చేతుల్లో రక్త ప్రవాహం మందగించి తిమ్మిర్లు రావడం లేదా వాపులు రావడం జరుగుతుంది. కేలరీలు సరిగ్గా బర్న్ అవ్వవు, దీనివల్ల ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బుల ముప్పు పెరుగుతుంది. స్క్రీన్ల వైపు నిరంతరం చూడటం వల్ల చూపు మందగించడం, మానసిక ఒత్తిడికి, చిరాకుకు కూడా కారణమవుతుంది. ఇంకా ఈ అలవాటు వల్ల బరువు పెరగడం, గుండె సమస్యలు, మధుమేహం వంటి వ్యాధుల ప్రమాదం కూడా పెరుగుతుంది. జీవక్రియ మందగించడం వల్ల కేలరీలు సరిగ్గా ఖర్చు కావు. అలాగే ఎప్పుడూ స్క్రీన్‌ను చూస్తూ ఉండడం వల్ల కళ్లపై ఒత్తిడి పెరిగి చూపు సమస్యలు రావచ్చు. ఇది మానసిక ఆరోగ్యంపైనా ప్రభావం చూపి అలసట, చంచలత్వం, పనిపై దృష్టి తగ్గడం వంటి సమస్యలు కలిగిస్తుంది.ఎక్కువ సేపు కూర్చుంటే ఈ జాగ్రత్తలు అవసరం అయితే, ఇలా కూర్చొని పని చేసే వారిలో కొన్ని లక్షణాలు కనిపిస్తే మాత్రం నిర్లక్ష్యం చేయవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందులో ప్రధానంగా వెన్ను నొప్పి, కళ్లు మండటం, అలసట, చేతులు, కాళ్లలో వాపు లేదా నొప్పి, శక్తి లేకపోవడం, నిద్ర సరిగా రాకపోవడం, బరువు పెరగడం, కండరాల బలహీనత వంటి ఉన్నాయి. ఇదే సమయంలో ఎక్కువగా కూర్చొని పని చేసే వారికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచిస్తున్నారు. కనీసం ప్రతి గంటకు ఒకసారి లేచి విరామం తీసుకోవాలి. అదే విధంగా కొద్దిసేపు నడవాలి లేదా స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలి. కంప్యూటర్ ను కంటి స్థాయికి సమానంగా ఉండేలా చూసుకుని, సరైన భంగిమలో కూర్చోవాలి. సమతుల్య ఆహారం తీసుకుని, ఎక్కువగా నీరు తాగాలి. యోగా లేదా వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవటంతో పాటుగా.. చిన్న పాటి శారీరక కదలికలతో మార్పులు చేసుకుంటే నష్టం నుంచి బయట పడవచ్చని సూచిస్తున్నారు.






## చాన్నాళ్లుగా ఐపీఎల్‌కు దూరం.. ఈసారైనా మయాంక్ యాదవ్ ఆడుతాడా?

మయాంక్ యాదవ్.. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తరఫున అద్భుత ప్రదర్శనలు చేసి గాయాల కారణంగా ఆటకు దూరంగా ఉన్నాడు. ఐపీఎల్ 2026లో భాగంగా నేడు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తలపడనున్నాయి. ఈ సీజన్‌లో అయినా స్టార్ పేసర్ మయాంక్ యాదవ్



ఆడుతాడా? లేదా? అనే సందేహాలు ఏర్పడుతున్నాయి. గాయాల నుంచి కోలుకుని ఐపీఎల్‌లో అయితే అడుగుపెట్టాడు కానీ.. నేటి మ్యాచ్‌లో బరిలోకి దిగుతాడా? అనే దానిపై స్పష్టత లేదు. అయితే ఈ విషయంపై లఖ్‌నవూ హెడ్ కోచ్ జస్టిన్ లాంగర్ స్పందించాడు.'మయాంక్ యాదవ్‌తో పాటు మరో పేసర్ నమన్ తివారీ మంచి ఫిట్‌నెస్‌తో ఉన్నారు. మ్యాచ్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారిద్దరూ మంచి భవిష్యత్తు ఉన్న ప్లేయర్లు. ఇంతకు ముందెప్పుడూ లేని విధంగా ఈసారి లీగ్‌లో మేం ఇద్దరు అద్భుతమైన యువ పేసర్లతో బరిలోకి దిగుతున్నాం. ఇప్పటికే మోసిన్ ఖాన్, షమీ, ఆకాశ్ సింగ్ ఉన్నారు. ఆన్రిచ్ నోకియా సేవలను మిస్ అవుతున్నాం. అయితే అర్జున్ టెండూల్కర్ వంటి మరో యువ ఆల్‌రౌండర్ జట్టులో ఉన్నాడు. తుది జట్టులో ఎవరికి అవకాశం కల్పిస్తామనేది ఇప్పుడే చెప్పలేం. మ్యాచ్‌కు ముందు నిర్ణయం తీసుకుంటాం' అని లాంగర్ తెలిపాడు.లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు ఢిల్లీ బౌలర్ దుష్మంత చమీర వెల్లడించాడు. 'గత కొన్ని రోజులుగా తీవ్రంగా శ్రమిస్తున్నాం. రెండు ప్రాక్టీస్ మ్యాచ్‌లు కూడా ఆడాం. ఎప్పుడెప్పుడు ప్రధాన మ్యాచ్ ఆడుతామా? అని ఎదురుచూస్తున్నాం. గత మూడు మ్యాచుల్లోనూ హోం టీమ్‌లే గెలిచిన సందర్భాలను చూశాం. లఖ్‌నవూ నుంచి గట్టి పోటీ ఉంటుందని భావిస్తున్నా. బౌలింగ్ యూనిట్ అంతా చర్చించుకుని పక్కా ప్రణాళికతో బరిలోకి దిగబోతున్నాం. మా ఓపెనర్లు మార్క్‌రమ్, మిచెల్ మార్ష్ మంచి ఫామ్‌లో ఉన్నారు' అని చమీర వెల్లడించాడు.

## ఇప్పుడు బానే ఉన్నా.. తన గాయంపై స్పందించిన శ్రేయస్ అయ్యర్!

ఐపీఎల్ 2026లో పంజాబ్ కింగ్స్ శుభారంభం చేసింది. న్యూ చండీగఢ్ వేదికగా వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఓపెనర్ కూపర్ కనోలీ ఒంటిరి పోరాటం చేసి జట్టుకు విజయాన్ని అందించాడు. అయితే మ్యాచ్ సందర్భంగా పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ గాయపడ్డ విషయం తెలిసిందే. రషీద్ ఖాన్ బౌలింగ్‌లో అయ్యర్ మణికట్టుకు తీవ్ర గాయమైంది. తాజాగా తన గాయంపై శ్రేయస్ కీలక అప్‌డేట్ ఇచ్చాడు.'నా చేతికి స్వల్ప గాయమైంది. పెద్దది అవ్వొద్దని గట్టిగా కోరుకున్నా. ప్రస్తుతం అంతా బాగుంది. గాయం తీవ్రత కూడా పెద్దగా లేదు. అయితే ఈ మ్యాచ్‌లో హీరో మాత్రం కూపర్ కనోలీనే. అద్భుతమైన టెక్నిక్‌తో మ్యాచ్ ఆడాడు. కనోలీ బాదిన కొన్ని షాట్స్ మాత్రం అద్భుతం. డ్రెస్సింగ్ రూమ్‌కి వెళ్లి చేతి గాయానికి ఐస్ పెట్టుకునే లోపే టపాటపా వికెట్లు పడిపోయాయి. క్రికెట్‌లో ఇలాంటి పరిస్థితులు సహజం. ఏం జరిగినా పోరాటం ఆపొద్దు. కనోలీ అదే చేశాడు. ప్రశాంతంగా ఆడుతూ జట్టుకు విజయాన్ని అందించాడు' అని అయ్యర్ చెప్పుకొచ్చాడు.'అర్ష్‌దీప్ సింగ్ వచ్చి బంతి కాస్త ఆగి వస్తోందని చెప్పాడు. అందుకే మేం బంతిని వీలైనంత త్వరగా పాతబడేలా చేయడానికి ప్రయత్నించాం. విజయ్ కుమార్ వైశాఖ్ గత సీజన్ ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. అతడు బిగ్ మ్యాచ్ ప్లేయర్. అయితే నేను బ్యాటింగ్ చేసే సమయంలో షార్ట్ లెగ్ ఫీల్డర్‌ను చూసి




షాకయ్యాను. ఇంతకుముందు ఏ కెప్టెన్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం నేను చూడలేదు. ఈ విషయాన్ని గిల్‌తో కూడా చెప్పాను. శుభ్‌మన్ గిల్ ఇలాంటి అటాకింగ్ ఫీల్డింగ్ సెట్ చేయడం బాగుంది' అని శ్రేయస్ అయ్యర్ వివరించాడు.

## ఫిఫా ప్రపంచ కప్: వరుసగా మూడోసారి.. ప్లే ఆఫ్స్ నుంచే నిష్క్రమించిన ఇటలీ

ప్రపంచ ఫుట్‌బాల్ చరిత్రలో అజేయ శక్తిగా నిలిచిన ఘనత ఇటలీ ఫుట్‌బాల్ జట్టుది! కానీ మరోసారి ఇటలీకి నిరాశ తప్పలేదు. వరుసగా మూడోసారి ఫిఫా ప్రపంచ కప్ ఫైనల్‌కు అర్హత సాధించలేకపోయింది. ఈ నేపథ్యంలో ఓ అరుదైన ప్రతికూల రికార్డును నమోదు చేసింది. ఫిఫా వరల్డ్ కప్‌లో భాగంగా మంగళవారం ప్లే ఆఫ్స్ ఫైనల్స్ జరిగాయి. దీంట్లో బోస్నియా హెర్జిగోవినా ఫుట్‌బాల్ జట్టుపై ఇటలీ ఘోర ఓటమిని చవిచూసింది.బోస్నియాతో జరిగిన పెనాల్టీ షూటౌట్‌లో ఇటలీ 4-1 తేడాతో ఓడిపోయింది. దీంతో ఈ సారి కూడా ప్లే ఆఫ్స్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది. జెనికాలోని బిలినో పోల్యే స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో బోస్నియా చరిత్ర సృష్టించింది. మ్యాచ్ ఆరంభంలోనే మోసీ కీన్ 15వ నిమిషంలో గోల్ చేసి ఇటలీని




ఆధిక్యం దిశగా నడిపించాడు. కానీ ఆ ఆనందం ఎక్కువ సేపు నిలవలేదు. హాఫ్ టైమ్‌కు కొద్దిసేపటి ముందు అలెస్సాండ్రో బాస్టోనీ రెడ్ కార్డ్‌తో మైదానం నుంచి వీడాడు. దీంతో ఇటలీ జట్టు కేవలం 10 మంది ప్లేయర్లతోనే కొనసాగాల్సి వచ్చింది. దీనిని పూర్తిగా వినియోగించుకున్న బోస్నియా, 79వ నిమిషంలో హారిస్ టబాకోవిచ్ గోల్‌తో ఇటలీ స్కోరును సమం చేసింది. అదనపు సమయానికీ ఫలితం తేలకపోవడంతో మ్యాచ్ పెనాల్టీలకు దారి తీసింది.పెనాల్టీ దశలో ఇటలీ పూర్తిగా తేలిపోయింది. పియో ఎస్పొసిటో తొలి పెనాల్టీని బయటకు కొట్టగా, బ్రయాన్ క్రిస్టాంటే బార్‌ను తాకించాడు. చివరకు బజ్రాక్టారెవిచ్ గోల్‌తో బోస్నియా విజయం ఖాయం అయ్యింది. గోల్‌కీపర్ దొన్నరుమా కూడా ఇటలీ జట్టును రక్షించలేకపోయాడు. మ్యాచ్ ఓటమి తర్వాత ఇటలీ కోచ్ జెన్నారో గొట్టాసో తీవ్ర భావోద్వేగానికి లోనయ్యాడు. 'ప్లేయర్ల కృషి, పట్టుదల అద్భుతం. కానీ ఈ ఫలితాన్ని జీర్ణించుకోవడం చాలా కష్టం' అని ఆవేదన వ్యక్తం చేశాడు.ఇది ఇటలీకి వరుసగా మూడో ప్లే ఆఫ్ నిరాశ. 2018లో స్వీడన్, 2022లో నార్త్ మేసిడోనియా చేతిలో ఓడిన తర్వాత, ఇప్పుడు బోస్నియా చేతిలో మరోసారి ఓటమిని చవిచూసింది. ఇక బోస్నియా మాత్రం చరిత్ర సృష్టించింది. 2014 తర్వాత తొలిసారి ప్రపంచకప్‌కు అర్హత సాధిస్తూ అభిమానుల్లో ఆనందోత్సాహాలు నింపింది. మ్యాచ్ ముగిసిన వెంటనే అభిమానులు మైదానంలోకి దూసుకెళ్లి సంబరాలు జరుపుకున్నారు. మొత్తానికి, ఇటలీకి ఇది ఫుట్‌బాల్ చరిత్రలోనే ఒక పెద్ద షాక్‌గా నిలిచింది.

## పంజాబ్ కింగ్స్‌పై ఓటమి.. వర్షం మా ఆటపై ప్రభావం చూపింది: శుభ్‌మన్ గిల్

ఐపీఎల్ 2026లో పంజాబ్ కింగ్స్ శుభారంభం చేసింది. న్యూ చండీగఢ్‌లోని ముల్లాన్‌పుర్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఉత్కంఠగా జరిగిన ఈ మ్యాచ్‌లో పంజాబ్ ఓపెనర్ కూపర్ కానోలీ అద్భుతంగా పోరాడి జట్టుకు విజయాన్ని అందించాడు. ఈ నేపథ్యంలో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్.. తమ ఓటమిపై స్పందించాడు. జట్టు పరాజయానికి గల కారణాలను వెల్లడించాడు.'లోయరార్డర్ బ్యాటర్లు స్లోగా ఆడారు. ఆఖరి ఐదు ఓవర్లలో వేగంగా పరుగులు చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేది. పిచ్ స్లోగా ఉండటంతో చివరి ఓవర్లలో బ్యాటింగ్ చేయడం చాలా కష్టమైంది. వర్షం




కారణంగా పంజాబ్ కింగ్స్‌కు బ్యాటింగ్ సులువైంది. చిరుజల్లుల కారణంగా బంతి తడిచి బ్యాట్‌పైకి వచ్చింది. ఈ మ్యాచ్‌లో ఓడినా మేం అద్భుతంగా బౌలింగ్ చేశాం. ఈ పిచ్‌పై 210-220 పరుగులు చేయడం సాధ్యమే. కానీ మేం 175 సరిపోతుందని భావించాం. సాయి సుదర్శన్, బట్లర్, ఫిలిప్స్ లాంటి బ్యాటింగ్ లైనప్ ఉన్నప్పటికీ లక్ష్యాన్ని పెంచలేకపోయాం. బంతి పాతబడే కొద్దీ పిచ్ స్లోగా మారింది. షాట్స్ ఆడటం కష్టమైంది. రెండో ఇన్నింగ్స్‌లో వర్షం రావడంతో బంతి తడిసింది. దాంతో బ్యాటింగ్ ఈజీగా మారింది. అయినప్పటికీ మా బౌలర్లు మెరుగైన ప్రదర్శన చేశారు. ఆఖరి వరకు పోరాడి పంజాబ్ కింగ్స్‌పై ఒత్తిడి పెంచాం.ప్రసిద్ధ్ కృష్ణతో ముందుగానే బౌలింగ్ చేయించాల్సింది. అయినా అతడు సరైన సమయంలోనే వచ్చి ఇంపాక్ట్ చూపించాడు. ఆఖరి వరకు ఆటలో ఉండేలా చేశాడు. ప్రసిద్ధ్‌తో ముందుగానే బౌలింగ్ చేపిస్తే బాగుండేదని ఇప్పుడు అనిపిస్తుంది. కానీ వికెట్ స్లోగా మారుతున్న క్రమంలో వేగంగా బౌలింగ్ చేసే బౌలర్ అయితే వికెట్లు తీయగలడని నేను భావించాను. అశోక్ శర్మ కూడా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అతడు మాకు దొరికిన ఆణిముత్యం. తొలి మ్యాచ్‌లోనే అదరగొట్టాడు. అనుభవం పొందే కొద్దీ విలువైన ఆటగాడిగా మారిపోతాడు' అని గిల్ వెల్లడించాడు.

## స్లో ఓవర్ రేట్.. శ్రేయాస్ అయ్యర్‌కు 12 లక్షల ఫైన్




ముల్లాన్‌పూర్: ఐపీఎల్‌లో మంగళవారం గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు మూడు వికెట్ల తేడాతో విక్టరీ సాధించిన విషయం తెలిసిందే. అయితే ఈ మ్యాచ్‌లో పంజాబ్ జట్టు కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌కు జరిమానా విధించారు. స్లో ఓవర్ రేట్ కారణంగా అతనికి 12 లక్షల ఫైన్ వేశారు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 కింద ఈ సీజన్ తొలి నేరంగా పరిగణిస్తూ .. స్లో ఓవర్ రేటు కింద అయ్యర్‌కు జరిమానా విధిస్తున్నట్లు ఐపీఎల్ తన ప్రకటనలో తెలిపింది.ముల్లాన్‌పూర్‌లో జరిగిన మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ షోతో గుజరాత్ టైటాన్స్‌ను చిత్తుచేసి విజయంతో టైటిల్ వేటను మొదలెట్టింది పంజాబ్ జట్టు. గిల్ సేన నిర్దేశించిన 163 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన కింగ్స్.. 19.1 ఓవర్లలో 7 వికెట్లు నష్టపోయి గెలుపు బోణీ కొట్టింది. ఈ లీగ్‌లో అరంగేట్ర మ్యాచ్ ఆడిన కూపర్ కనోలి (44 బంతుల్లో 72 నాటౌట్, 5 ఫోర్లు, 5 సిక్సులు) అర్ధశతకానికి తోడు ప్రభ్‌సిమ్రన్ సింగ్ (24 బంతుల్లో 37, 1 ఫోర్, 4 సిక్సులు) రాణించారు. పంజాబ్ ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్ చేసిన టైటాన్స్.. బ్యాటర్ల వైఫల్యంతో 20 ఓవర్లకు 6 వికెట్లు కోల్పోయి 162 పరుగులకే పరిమితమైంది. కెప్టెన్ గిల్ (27 బంతుల్లో 39, 6 ఫోర్లు), జోస్ బట్లర్ (33 బంతుల్లో 38, 3 ఫోర్లు, 2 సిక్స్) మినహా మిగిలినవారంతా తేలిపోయారు.

## క్రికెటర్లలో నాకు ఎవరూ ఫ్రెండ్స్ లేరు.. ఆసక్తికర విషయాలను వెల్లడించిన అర్జున్ టెండూల్కర్



క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయుడిగా కెరీర్ ప్రారంభించాడు ఆల్‌రౌండర్ అర్జున్ టెండూల్కర్. కానీ తొలి మ్యాచ్ నుంచే ఎన్నో ట్రోల్స్, విమర్శలు ఎదుర్కొంటూ వస్తున్నాడు. తండ్రికి తగ్గ తనయుడు కాదంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతుంటార. ఈ నేపథ్యంలో తన వ్యక్తిగత జీవితం గురించి అర్జున్ టెండూల్కర్ పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నాడు. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ నుంచి లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌కు ట్రేడ్ ద్వారా వచ్చిన సంగతి తెలిసిందే. నేడు ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో అర్జున్.. ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్నాడు.'నాకు క్రికెటర్లలో స్నేహితులు అంటూ ఎవరూ లేరు. నాకున్న ఫ్రెండ్స్‌ల్లో చాలా మందికి క్రికెట్ అంటేనే పెద్దగా తెలియదు. వారితో నేను ఎప్పుడూ క్రికెట్ గురించి మాట్లాడను. నాపైన ఎన్నో ట్రోల్స్ వచ్చాయి. కానీ అవన్నీ నేను పట్టించుకోను. మనసు ప్రశాంతంగా ఉండేందుకు నాకో ప్రత్యేక మార్గం ఉంది. గోవాలో నాకు ఐదు కుక్కలు ఉన్నాయి. వాటితో గడపడం అంటే నాకు చాలా ఇష్టం. వాటితో ఉంటే నాకు సమయమే తెలియదు' అని అర్జున్ వెల్లడించాడు.సచిన్ టెండూల్కర్ వారసుడిగా ఉండటంతో అర్జున్‌పై ఎప్పుడూ భారీ అంచనాలు ఉంటాయి. దీనివల్ల సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోల్స్, విమర్శలు వస్తుంటాయి. దీనిపై అర్జున్ ఘాటుగా స్పందించాడు. 'విమర్శలంటే నాకు భయం లేదు. ఏదీ ఏమీ జరిగినా నా పని నేను చేసుకుంటూ వెళ్తాను' అని చెప్పాడు. కాగా ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీలో బుమ్రా, బౌల్ట్ వంటి స్టార్ బౌలర్ల మధ్య అర్జున్‌కు ఎక్కువ అవకాశాలు రాలేదు. ఇప్పుడు లఖ్‌నవూలో షమీ, మయాంక్ యాదవ్ వంటి వారితో పోటీ పడుతూ సత్తా చాటేందుకు సిద్ధం అవుతున్నాడు.తన తండ్రి సచిన్ టెండూల్కర్‌ను కాకుండా ఇతర క్రికెటర్లలో ఎవరంటే ఎక్కువ ఇష్టమని అడగ్గా.. ఠక్కున యువరాజ్ సింగ్ పేరు చెప్పేశాడు అర్జున్. 'యువరాజ్ సింగ్ స్పిన్నర్.. నేను పేసర్. అయినా నాకు యువీ అంటే చాలా ఇష్టం' అంటూ నవ్వుతూ సమాధానం చెప్పాడు. లఖ్‌నవూ టీమ్‌లో అర్జున్ బౌలింగ్, బ్యాటింగ్‌లో సత్తా చాటాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## రిటైర్‌మెంట్ దిశగా ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సి.. ఫిఫా ప్రపంచ కప్ ఫైనల్ ఆడుతాడా?

ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి.. ప్రపంచ కప్ ఆడుతాడా? లేదా? ప్రస్తుతం అందరి మదిలో మెదిలే ప్రశ్నే ఇది. ప్రస్తుతం ఫిఫా వరల్డ్ కప్ 2026 కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే అర్జెంటీనా ఫుట్‌బాల్ జట్టు ఫైనల్‌కు అర్హత సాధించింది. అయితే తాజాగా తన స్వదేశంలో మ్యాచ్ ఆడుతూ మెస్సి కన్నీటి పర్యంతం అయ్యాడు. రిటైర్‌మెంట్‌కు సంకేతాలు ఇస్తూ అభిమానులను కూడా భావోద్వేగానికి గురిచేశాడు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.బ్యూనస్ ఐరీస్‌లోని లా బొంబోనేరా స్టేడియంలో జరిగిన ఫ్రెండ్లీ మ్యాచ్‌లో అర్జెంటీనా జట్టు 5-0 తేడాతో జాంబియాపై ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మెస్సి ఒక గోల్ చేయడంతో పాటు మరో గోల్‌కు అద్భుతమైన అసిస్ట్ ఇచ్చాడు. మ్యాచ్ ప్రారంభమైన నాలుగో నిమిషంలోనే జూలియన్ ఆల్వారెజ్ గోల్‌కు మెస్సి అద్భుత పాస్ ఇచ్చి జట్టుకు ఆధిక్యం తీసుకొచ్చాడు. హాఫ్ టైమ్‌కు ముందు తన వ్యక్తిగత ప్రతిభతో మరో గోల్ చేసి, అంతర్జాతీయ కెరీర్‌లో 116వ గోల్ నమోదు చేశాడు. అయితే మ్యాచ్ అనంతరం మెస్సి భావోద్వేగానికి గురయ్యాడు. జాతీయ గీతం, అభిమానుల హర్షధ్వానాల నడుమ.. వస్తోన్న కన్నీళ్లను మెస్సి ఆపుకోలేకపోయాడు. దీంతో అదే స్వదేశంలో తన చివరి మ్యాచ్ అంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.మెస్సి నాయకత్వంలో అర్జెంటీనా ఫుట్‌బాల్ జట్టు 2022 ప్రపంచ కప్ ట్రోఫీని ముద్దాడిన విషయం తెలిసిందే. కోచ్ లియోనెల్ స్కలోని మార్గదర్శకత్వంలో, మెస్సీ నాయకత్వంలో అర్జెంటీనా వరుసగా రెండోసారి విజేతగా నిలవాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఈ ప్రపంచ కప్‌లో మెస్సికి ఆడాలనే ఉన్నప్పటికీ కోచ్, బోర్డు తీసుకునే నిర్ణయంపై సందిగ్ధం నెలకొంది.






# సూపర్‌స్టార్ పనైపోయిందంటూ.. ఎందుకు ఈ దుష్ప్రచారం?



బాలీవుడ్ భాయ్‌జాన్ సల్మాన్ ఖాన్ కెరీర్ ముగిసిపోయిందంటూ ప్రముఖ ట్రేడ్ అనలిస్ట్ కోమల్ నహతా వ్యాఖ్యానించినట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం ఇప్పుడు పెను సంచలనంగా మారింది. ముఖ్యంగా 'సికందర్' సినిమా తర్వాత సల్మాన్ పని అయిపోయిందని.. కొత్త నిర్మాతలు ఎవరూ ఆయనతో సినిమాలు చేయడానికి ముందుకు రావడం లేదని నహతా అన్నట్లు కొన్ని కథనాలు వెలువడ్డాయి. అయితే ప్రస్తుత సాంకేతిక యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఉపయోగించి నకిలీ వీడియోలను సృష్టించడం సర్వసాధారణమైపోయింది. ఈ క్రమంలోనే సల్మాన్‌పై వస్తున్న ఆ వీడియో కూడా ఏఐ సృష్టించిన నకిలీది అయ్యే అవకాశం ఉందని.. దీనిపై కోమల్ నహతా స్వయంగా వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.సల్మాన్ ఖాన్ వంటి అగ్ర హీరో విషయంలో ఇలాంటి ప్రతికూల వ్యాఖ్యలను నమ్మడం కష్టమే. కెరీర్‌లో కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడనంత మాత్రాన ఒక లెజెండరీ నటుడి పని అయిపోయిందని అనడం ఏమాత్రం భావ్యం కాదు. చిత్ర పరిశ్రమలో ఓనమాలు కూడా దిద్దని కొత్త హీరోలు ఒక్క హిట్ కొడితేనే నిర్మాతలు అడ్వాన్సులతో వారి చుట్టూ తిరుగుతున్నారు. అలాంటిది దశాబ్దాల కాలంగా ఎన్నో ఇండస్ట్రీ హిట్లను.. వందల కోట్ల వసూళ్లను సాధించిన ఒక అగ్ర హీరో విషయంలో ఇలాంటి దుష్ప్రచారం చేయడం సరైనది కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సల్మాన్ ఇమేజ్ .. ఆయనకున్న మాస్ ఫాలోయింగ్ ముందు చిన్నపాటి పరాజయాలు పెద్ద లెక్కలోకి రావు. నాలుగేళ్లుగా ఆశించిన విజయాలు లేని మాట వాస్తవం. కానీ దానికి ఒక కొత్త పరిష్కారాన్ని ఆలోచించే మార్గం ఉంది. బాక్సాఫీస్ సమీకరణాలకు తగ్గట్టు పరిష్కార మార్గాలు అనేకం ఉంటాయి. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా నిర్మాతలు సినిమా బడ్జెట్‌లను తగ్గించమని కోరవచ్చు లేదా శాటిలైట్ - డిజిటల్ మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని పక్కా ప్లానింగ్‌తో సినిమాలు చేయవచ్చు. సల్మాన్ ఖాన్ కూడా భారీ పారితోషికం ఆశించకుండా సినిమా లాభాల్లో వాటా తీసుకునే 'ప్రాఫిట్ షేరింగ్' విధానాన్ని అనుసరిస్తే అది నిర్మాతలకు ఎంతో ఊరటనిస్తుంది. ఇలాంటి వ్యూహాత్మక మార్పులతో అగ్ర హీరోలు ఎప్పుడూ సేఫ్ జోన్‌లో ఉండటమే కాకుండా.. పరిశ్రమకు కూడా అండగా నిలబడగలరు. బ్యాక్ గ్రౌండ్ ఏంటంటే? సల్మాన్ ఖాన్ తన కెరీర్‌లో అత్యున్నత దశను దాటి ఉండవచ్చు.. కానీ ఆయన కెరీర్ ముగిసిందని చెప్పడం అతిశయోక్తే అవుతుంది. ప్రస్తుతం తన తదుపరి చిత్రం 'మాతృభూమి'తో తిరిగి ఫామ్‌లోకి రావాలని గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ఈ సినిమాపై సల్మాన్ ప్రత్యేక శ్రద్ధ పెట్టడమే కాకుండా.. బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటాలని పట్టుదలతో ఉన్నారు. ఏదైనా ఒక బలమైన కమ్‌బ్యాక్ మూవీ పడితే విమర్శకుల నోళ్లు మూయించడం సల్మాన్ వంటి హీరోలకు పెద్ద కష్టమేమీ కాదు. ఎక్స్‌పీరియెన్స్‌పై ప్రభావం బాలీవుడ్ కమర్షియల్ మార్కెట్ నిలకడగా ఉండాలంటే సల్మాన్ ఖాన్ వంటి స్టార్ హీరోల సినిమాలు విజయవంతం కావడం చాలా ముఖ్యం. అందుకే ఇండస్ట్రీ వర్గాలు కూడా ఆయన తిరిగి పుంజుకోవాలని ఆకాంక్షిస్తున్నాయి. సల్మాన్ తన పూర్వ వైభవాన్ని దక్కించుకోవాలంటే తదుపరి చిత్రాలు కచ్చితంగా ఘనవిజయం సాధించాల్సి ఉంటుంది. సల్మాన్ తన తర్వాతి ప్రాజెక్టులతో బాక్సాఫీస్ వద్ద ఏ రేంజ్ మ్యాజిక్ క్రియేట్ చేస్తారోనని ఇప్పుడు అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# విశ్వంభర టీమ్ స్ట్రాంగ్ కంబ్యాక్.. ఒకేసారి రెండు బిగ్ అనౌన్స్‌మెంట్స్?

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న సోషియో ఫాంటసీ సినిమా విశ్వంభరపై ప్రేక్షకుల్లో నెలకొన్న ఆసక్తి రోజురోజుకీ పెరుగుతోంది. గతేడాది ఆగస్టులో చివరిసారిగా అప్‌డేట్ వచ్చిన తర్వాత, ఈ సినిమా గురించి ఎలాంటి ముఖ్యమైన సమాచారం బయటకు రాకపోవడంతో అభిమానులు కొంత నిరాశకు గురయ్యారు. అయితే ఇప్పుడు ఆ నిశ్శబ్దానికి ముగింపు పలికే సమయం ఆసన్నమైందని టాలీవుడ్ వర్గాలు సూచిస్తున్నాయి. టెక్నికల్ వర్క్ వల్ల ఆలస్యం వశిష్ట దర్శకత్వంలో రూపొందుతున్న ఈ భారీ ప్రాజెక్ట్ మొదటి నుంచి హై ఎక్స్‌పెక్టేషన్స్‌తోనే ముందుకు సాగుతోంది. కానీ వీఎఫ్ఎక్స్ పనుల్లో జరిగిన ఆలస్యాల కారణంగా సినిమా రిలీజ్ పలుమార్లు వాయిదా పడింది. ప్రస్తుతం ఈ సాంకేతిక పనులు చివరి దశకు చేరుకున్నాయని సమాచారం. దీంతో చిత్ర యూనిట్ మళ్లీ ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేయడానికి సిద్ధమవుతోందని తెలుస్తోంది. ట్రైలర్ కట్ వర్క్ లో బిజీగా మేకర్స్ ఇప్పటికే ట్రైలర్ కట్ వర్క్ ప్రారంభమైనట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ ట్రైలర్‌ను పవర్‌ఫుల్‌గా మలచి, దాంతో పాటూ సినిమా కొత్త రిలీజ్ డేట్ ను కూడా అనౌన్స్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. అదే నిజమైతే మెగా ఫ్యాన్స్ కు త్వరలోనే డబుల్ ట్రీట్ కన్ఫర్మ్ అయినట్టే అనుకోవాలి. మొదటగా శ్రీరామనవమి సందర్భంగా ఈ చిత్ర అప్‌డేట్ ఇవ్వాలని భావించినప్పటికీ, ఆ సమయంలో ఇతర సినిమాల హడావిడి ఉండటంతో ఆ నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు సమాచారం. ఇప్పుడు సరైన టైమింగ్ చూసుకుని, ట్రైలర్ రిలీజ్‌తో భారీ అనౌన్స్‌మెంట్ ఇవ్వడానికి



ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకు ఆస్కార్ విజేత ఎం.ఎం కీరవాణి సంగీతాన్ని అందిస్తున్నారు. యువీ క్రియేషన్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను నిర్మిస్తోంది. ప్రస్తుతం టాలీవుడ్‌లో పాన్ ఇండియా స్థాయిలో భారీ సినిమాల పోటీ పెరుగుతున్న నేపథ్యంలో, విశ్వంభర ట్రైలర్ కీలక పాత్ర పోషించనుంది. ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటే, ఈ సినిమాపై అంచనాలు మరింత రెట్టింపు కావడం ఖాయం. ముఖ్యంగా మెగాస్టార్ అభిమానులు ఈ అప్‌డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరి ఈ మోస్ట్ అవైటెడ్ ట్రైలర్ ఎప్పుడు రిలీజవుతుంది? అనే ప్రశ్నకు త్వరలోనే సమాధానం దొరకనుంది. మొత్తానికి విశ్వంభర టీమ్ భారీ కంబ్యాక్ కు రెడీ అవుతున్నట్టు తెలుస్తోంది.

# 48 ఏళ్ల తర్వాత ఇండియాను వరించిన మిసెస్ యూనివర్స్ కిరీటం.. ఆమె ఎవరు?




అంతర్జాతీయ అందాల వేదికపై భారతీయ మహిళ మరోసారి సత్తా చాటింది. దాదాపు 48 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ షెర్రీ సింగ్ 'మిసెస్ యూనివర్స్ 2025' కిరీటాన్ని కైవసం చేసుకున్నారు. ఫిలిప్పీన్స్‌లోని మనీలాలో జరిగిన ఈ పోటీల్లో 120 మంది సుందరీమణులను వెనక్కి నెట్టి ఆమె ఈ విజయాన్ని అందుకున్నారు. పెళ్లయ్యాక, తల్లి అయ్యాక కూడా కలలు కనొచ్చని, వాటిని నిజం చేసుకోవచ్చని నిరూపించిన షెర్రీ సింగ్ ప్రయాణం ఇప్పుడు దేశవ్యాప్తంగా ఎంతోమంది మహిళలకు స్ఫూర్తినిస్తోంది. చరిత్ర సృష్టించిన భారతీయ గృహిణి: భారతీయ సమాజంలో పెళ్లి తర్వాత మహిళల కెరీర్ ముగిసిపోతుందనే అపోహలను షెర్రీ సింగ్ పటాపంచలు చేశారు. 35 ఏళ్ల వయసులో, ఒక కుమారుడికి తల్లిగా ఉంటూనే ఆమె ఈ అద్భుతమైన విజయాన్ని సాధించారు. తొమ్మిదేళ్ల క్రితం సికందర్ సింగ్‌తో వివాహం జరిగిన తర్వాత కూడా ఆమె తన లక్ష్యాలను వదులుకోలేదు. "ఈ విజయం హద్దులు దాటి కలలు కనే ప్రతి మహిళది" అని ఆమె భావోద్వేగంగా చెప్పిన మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రతి గృహిణి తన కుటుంబాన్ని చూసుకుంటూనే తనలోని ప్రతిభను ప్రపంచానికి చాటగలదని ఆమె నిరూపించారు. షెర్రీ సింగ్ కేవలం అందాల పోటీలకే పరిమితం కాలేదు, ఆమె నేపథ్యం చూస్తే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే. ఆమె ఫ్యాషన్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. అంతకంటే ముఖ్యంగా, ఆమె గతంలో జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ క్రీడాకారిణి కావడం విశేషం. స్పోర్ట్స్ బ్యాక్‌గ్రౌండ్ ఉండటం వల్లే ఆమె ఫిట్‌నెస్ పట్ల అంత కచ్చితంగా ఉండగలుగుతున్నారు. ఇక ఇటీవల ముంబైలో జరిగిన 'లక్మే ఫ్యాషన్ వీక్ 2026'లో ఆమె చేసిన ర్యాంప్ వాక్ అందరినీ మంత్రముగ్ధులను చేసింది. ఆమె ఆత్మవిశ్వాసం చూస్తుంటే వయసు అనేది కేవలం అంకె మాత్రమే అనిపిస్తుంది. సామాజిక బాధ్యతలోనూ ముందే: అందాల పోటీలంటే కేవలం బాహ్య సౌందర్యం మాత్రమే కాదు, తెలివితేటలు మరియు కరుణ కూడా ఉండాలని జ్యూరీ స్పష్టం చేసింది. షెర్రీ సింగ్ గత కొన్నేళ్లుగా పేద గురించి అవగాహన కల్పించడంలో ఆమె ఎప్పుడూ ముందుంటారు. ఇక ఇన్‌స్టాగ్రామ్‌లో 2.5 లక్షల మందికి పైగా ఫాలోవర్లు ఉన్న షెర్రీ, తన ఆధ్యాత్మిక ప్రయాణాన్ని కూడా వారితో పంచుకుంటారు. శ్రీకృష్ణుని భక్తురాలిగా కేవలం ఒక కిరీటానికే పరిమితం కాలేదు, ఇది భారతీయ మహిళల సంకల్పానికి నిదర్శనం. అడ్డంకులను ఛేధించి లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలో ఆమె స్వయంగా చేసి చూపించారు. వివాహం మరియు పిల్లల తర్వాత కూడా మహిళలు తమకంటూ ఒక గుర్తింపును ఏర్పరచుకోవచ్చని ఆమె ప్రయాణం చెబుతోంది. ఫ్యాషన్, ఫిట్‌నెస్ చిట్కాలు మాత్రమే కాకుండా, అందిస్తున్నారు. ఇక అంతర్జాతీయ వేదికపై భారతీయ కీర్తి పతాకాన్ని ఎగురవేసిన ఆమె, భవిష్యత్తులో మరెంతో మంది మహిళలకు మార్గదర్శిగా నిలవడం ఖాయం. కష్టపడే తత్వం, పట్టుదల ఉంటే ఆకాశమే హద్దు అని షెర్రీ సింగ్ నిరూపించారు.



# కిరణ్ అబ్బవరం.. ఇకపై మరో లెక్క..

యంగ్ హీరోల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కిరణ్ అబ్బవరం ప్రస్తుతం మంచి ఫామ్ లో కొనసాగుతున్నారని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. ఇటీవల విడుదలైన సినిమాలతో వరుస విజయాలు అందుకోవడంతో ఆయనను మినిమమ్ గ్యారంటీ హీరోగా అంతా భావిస్తున్నారు. ఆ హిట్స్ ప్రభావంతో కిరణ్ మార్కెట్ బాగా పెరిగింది. అదే సమయంలో కొత్త ఆఫర్లు కూడా వరుసగా వస్తున్నాయి. ఇప్పటివరకు ఒక లెక్కలో ఉన్న కిరణ్ అబ్బవరం కెరీర్, ఇకపై మరో లెక్కలో ఉండబోతుందనే చర్చ ఇప్పుడు సోషల్ మీడియాలో జోరుగా జరుగుతోంది. కారణం ఆయన చేతిలో ఉన్న భారీ లైనప్. ప్రస్తుతం కిరణ్ అబ్బవరం దగ్గర దాదాపు అరడజను ప్రాజెక్టులు ఉన్నట్లు సమాచారం. ఇందులో సినిమాలతో పాటు ఓ వెబ్ సిరీస్ కూడా ఉండటం విశేషమని చెప్పాలి.అయితే కిరణ్ థియేటర్లలో సందడి చేయబోయే ప్రాజెక్టుల్లో చెన్నై లవ్ స్టోరీ చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఆ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. లవ్, ఎమోషన్ తో పాటు కమర్షియల్ ఎలిమెంట్స్ తో కూడిన కథతో ఆ చిత్రం తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక డిజిటల్ ప్లాట్ ఫామ్ వైపు కూడా కిరణ్ అడుగులు వేస్తున్నారు. ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ కోసం ఆయన గువ్వలచెరువు ఘాట్ వెబ్ సిరీస్ లో నటిస్తున్నారు. డియర్ కామ్రేడ్ దర్శకుడు భరత్ కమ్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ సిరీస్ నుంచి ఇటీవల విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఆ ప్రాజెక్టు ద్వారా కిరణ్ కొత్త కోణంలో కనిపించబోతున్నారని టాక్. అలాగే ప్రముఖ దర్శకుడు సుకుమార్ శిష్యుడైన వీర కోగటం దర్శకత్వంలో కిరణ్ మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాయలసీమ నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్ గా ఆ మూవీ తెరకెక్కనుంది. కిరణ్ ఇప్పటి వరకు చేసిన పాత్రలతో పోలిస్తే ఇది భిన్నంగా ఉండబోతుందని టాక్ వినిపిస్తోంది. ఇవి కాకుండా కిరణ్ అబ్బ వరం స్వయంగా దర్శకత్వం వహించే ప్రాజెక్టుకు కూడా సన్నాహాలు చేస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే పనులు దాదాపు పూర్తయ్యాయని సమాచారం. ఆ చిత్రం ద్వారా ఆయన నటుడిగానే కాకుండా దర్శకుడిగా తన ప్రతిభను చూపించాలని భావిస్తున్నారు. మరిన్ని రెండు ప్రాజెక్టులు కూడా చర్చల దశలో ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తంగా చూస్తే కిరణ్ కెరీర్ ఇప్పుడు కీలక దశలో ఉందని చెప్పవచ్చు. లైనప్ లోని సినిమాలు వరుసగా విజయాలు సాధిస్తే, ఆయన మార్కెట్ మరింత పెరగడం ఖాయం. అదే సమయంలో టాలీవుడ్ లో ఆయన స్థానం మరింత స్ట్రాంగ్ గా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇలా వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్న కిరణ్, తన కెరీర్ ను కొత్త దిశగా తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పుడు ఆయన ఎంచుకునే కథలు, చేసే సినిమాలు భవిష్యత్తును నిర్ణయించనున్నాయి. ప్రేక్షకులు కూడా ఆ యంగ్ హీరో నుంచి మరిన్ని మంచి సినిమాలు ఆశిస్తున్నారు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**